ఆదివారం వార్త మీ సంపూర్ణ వినోదాల వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha



కోల్‌కతా ఆర్జీకార్ ఆసుపత్రిలో విధ్వంసం 5

1400 మంది చిన్నారులతో జాతీయగీతాలాపన 7



Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 198 పేజీలు: 10+4 వెల: 6.50


# విశ్వవేదికపై తెలంగాణ బ్రాండ్

## ప్రపంచానికి ముఖద్వారంగా రాష్ట్రాన్ని మార్చుదాం





నిరుద్యోగులకు పెద్దన్నగా ఉంటా

ప్రజలపై అప్పుల భారం వేయం

విచ్ఛిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం..

గోల్కొండలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం రేవంత్

జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు15:** తెలంగాణను ప్రపంచానికి ముఖద్వారంగా మార్చాలని, రాష్ట్ర బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై జాతీయ జెండాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు పాల్గొనగా, భారీ స్థాయిలో ప్రజలు,పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. వివిధ రంగాల కళాకారులు గోల్కొండ కోటపై కళా ప్రదర్శనలు చేస్తూ ముఖమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మా సిద్దాంతం గాంధీ సిద్దాంతం, మా వాదం గాంధేయ వాదం,మహాత్ముడి దృష్టిలో స్వాతంత్ర్యం అంటే కేవలం రాజకీయ విమోచనం మాత్రమే కాదు, ఆర్థిక,సామాజిక,సాంస్కృతిక పునరుజ్జీవనం అని పేర్కొన్నారు. అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్ధి జరిగినప్పుడే ఈ దేశ ప్రజాస్వామ్యానికి విలువ,గౌరవం పెరుగుతుందన్నారు. నెహ్రూ దార్శనికత ఫలితంగానే దేశం ఈ స్థాయిలో ఉందని, నెహ్రూ ప్రారంభించిన ప్రాజెక్టులతోనే దేశం సస్యశ్యామలంగా ఉందని, బిహెచ్‌ఈఎల్,మిథాని వంటి పరిశ్రమలకు నెహ్రూ స్థాపించారని పేర్కొన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష,యువత బలిదానాలు,విద్యార్థుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలం తర్వాత నిజమైన ప్రజా పాలన మొదలైందన్నారు. నాటి బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి దేశం ఏ విధంగా ఐతే విముక్తి చెందిందో... అదే స్ఫూర్తితో,అదే పోరాట పటిమతో అంతిమ పోరాటం చేసి డిసెంబర్ 3,2023న స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని పొందామన్నారు. గడిచిన పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను

>>2

ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి 7

# వోకల్ ఫర్ లోకల్



నినాదంతో ముందుకు

140 కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం

అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ కల త్వరలో సాకారం

78వ స్వాతంత్ర్య వేడుకల్లో ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ

వికసిత్ భారత్ తొలి లక్ష్యం

2047 నాటికి పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

భారత్ ప్రస్థానం ప్రపంచ దేశాలకు స్ఫూర్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** వికసిత్‌భారత్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్‌ప్రస్థానం ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటనుంచి దేశప్రజలనుద్దేశించి ప్రధాని ప్రసంగించారు. వికసిత్‌భారత్ థీమ్‌తోను, హర్‌ఘర్ తిరంగా నినాదంతో ఘనంగా స్వాతంత్ర్యవేడుకలు జరుగుతున్నాయన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని,

>>2

# మాట ఇచ్చాం.. పూర్తి చేశాం

రూ.31వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మాదే

రైతులను రూ.2లక్షల చొప్పున రుణ విముక్తుల్ని చేశాం

హరీష్ రాజీనామా చేయాల్సిందే.. ముక్కు నేలకు రాయాలి

ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్, హరీష్ సిద్ధమా?

రుణమాఫీ పూర్తి సందర్భంగా వైరాలో జరిగిన బహిరంగ సభలో సిఎం రేవంత్



గురువారం ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభలో సిఎం రేవంత్, డి. సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, తుమ్మల, కోమటిరెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** హరీష్‌రావు తక్షణమే రాజీనామా చేయాలని అమర వీరుల స్థూపం వద్దకు వచ్చి ముక్కు నెలకు రాసి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణ అమలు, సీతరామ ప్రాజెక్టుల పంప్ హౌస్‌ల ప్రారంభం, ఏన్కూర్ లింక్ కెనాల్ ప్రారంభం ఖమ్మం జిల్లా వైరాలో గురువారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజునే 2లక్షల రుణమాఫీ చేసి సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రూ.31కోట్ల నిధులను విడుదల చేసి, రైతులను రుణ విముక్తులను చేసిన కాంగ్రెస్ పార్టీదే అని ఆయన పేర్కొన్నారు. మీరు బిల్లా రంగాల్లా తిరుగుతూ మీమామ వలే మోసపు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేకమైందని బిజెపికి 8ఎంపీ సీట్లు గెలిపిస్తే రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వలేదని ఈ రెండు పార్టీలను మద్యలో పెట్టి బంగాళాఖాతంలో కలపాలని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 8నెలలు దాటకముందే రూ.2లక్షల రుణమాఫీ అమలు చేశాం. రూ.31వేల కోట్లతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం 27 రోజుల్లో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ప్రభుత్వం మాదన్నారు. గిట్టుబాటు ధర అడిగితే ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు బేడిలు వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ రైతులకు రుణమాఫీ చేసి రైతులను రాజులను చేసింది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు అబద్దాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చినా 7 చోట్ల డిపాజిట్ పోయినా బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి మారలేదు. పార్టీ పుట్టినప్పటి నుంచి ఎప్పుడూ లేని దీ స్థితికి బిఆర్ఎస్ రావడానికి కారణం ఆ పార్టీ నాయకులే అయినా ప్రజలు నిందించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. తుక్కుగూడలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రతిక్షణం కష్టపడుతున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని ఎస్సీ, ఎస్టీలు కేసీఆర్ మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు భద్రాచలం కేంద్రంగా ఇచ్చిన హామీ ప్రకారమే ఇవాళ మూడు పంప్‌హౌస్‌లను ప్రారంభించకున్నామని చెప్పారు.డిప్యూటీ సీఎం

>>2



## స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

సర్కార్ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ది యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తెలంగాణబోర్డు ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్ పదవిలో కొనసాగనున్నారు. రాష్ట్రంలోని యువతకి నైపుణ్యాలను నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో స్కిల్ యూనివర్సిటీలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో యూనివర్సిటీ సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యాకలాపాలు కొనసాగనున్నాయి.

## గవర్నర్ 'ఎట్‌హోమ్'కు సిఎం రేవంత్

కాంగ్రెస్, బిజెపి నేతలు హాజరు, బిఆర్ఎస్ డుమ్మా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు15:** దేశం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం రాజ్‌భవన్‌లో తేనేటి విందు (ఎట్ హోమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ హాజరయ్యారు. విపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ నుంచి పెద్ద నేతలెవ్వరూ హాజరు కాలేదు. బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ ఎల్.రమణ మాత్రమే హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్, పొన్నంప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్, ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, హర్కర వేణుగోపాల్, సిఎస్ శాంతికుమారి,డిజిపి జితేందర్,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యుల తదితరులు హాజరయ్యారు. బిజెపి నుంచి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే వెంకటరమాణారెడ్డి హాజరయ్యారు.



గురువారం రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌లో సిఎం రేవంత్, గవర్నర్ దంపతులు

# మంచం పట్టిన మన్యం

విజృంభిస్తున్న విష జ్వరాలు

పట్టిపీడిస్తున్న డెంగ్యూ, మలేరియా

బిక్కుబిక్కుమంటున్న గిరిజనులు



**హైదరాబాద్, అగస్టు 15, ప్రభాతవార్త:** విష జ్వరాలతో ఏజెన్సీ బిక్కుబిక్కుమంటోంది. డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు విజృంభిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో పలువురు గిరిజనులకు వైద్యం అందక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకపక్క అడపాదడపా వర్షాలు, మరో పక్క మండే ఎండలతో వాతావరణంలో చోటు చేసుకునన మార్పుల ఫలితంగా జ్వరం, దగ్గు, జలుబు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయి. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో గత రెండు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. మారుమూల గొత్తికోయ గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్న పిల్లల దగ్గర నుండి వృద్ధుల వరకూ బాధితులు మంచం పడుతున్నారు. ఒక్కో ఆదివాసీ గూడెంలో పదుల సంఖ్యలో మలేరియా కేసులు సైతం నమోదవుతున్నట్లు తెలిసింది. ఈ నెల మొదటి వారంలో ములుగు ఏజెన్సీ ప్రాంతంలో మళ్లీ డెంగ్యూ కేసులు నమోదయినట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు రోగాల బారిన పడుతున్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన కరకగూడెం మండలంలో పలువురు అనారోగ్యం బారిని పడ్డారు. కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ మండలంలోని వివిధ ఆదివాసీ ప్రాంతాల్లోని గిరిజనులను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాల్లోని ఇటువంటి ఆదివాసీ కుగ్రామాల్లో విష జ్వరాల బారిన పడినా వారిని పట్టించుకునే పరిస్థితి లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రులు కూడా అందుబాటులో లేకపోవడం, మరోపక్క రహదారి సౌకర్యాలు లేకపోవడంతో ఇక్కడి ఆదివాసీల పరిస్థితి దయనీయాంగా తయారైంది. గ్రామాలకు సరైన రోడ్డు లేక నడిచిపోవాల్సి వస్తుండటంతో ఎప్పుడో ఒకసారి వైద్య సిబ్బంది అక్కడకు వెళ్లివస్తున్నారు. దీంతో ఇటువంటి ఏజెన్సీ గ్రామాల పరిస్థితి దుర్భరంగా మారింది. అక్కడి కుటుంబాలకు సరైన వైద్యం అందని ద్రాక్షగానే మారిపోయింది. దీంతో ఇటువంటి మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజనులు నాటు వైద్యాన్ని నమ్ముకుని ప్రాణాపాయంలోకి జారుకుంటున్నారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రాష్ట్రంలోని ఏజెన్సీ మారుమూల గ్రామాల్లోని గిరిజనులు జ్వరంతో కలిగే ఒళ్లు నొప్పులు తగ్గేందుకు జీడితో నుదురు, మోకాళ్లపై వాతలు పెట్టుకుంటున్నారు. ఫలితంగా నొప్పులు తగ్గకపోగా ఇన్ఫెక్షన్లు, ఇతర కొత్త సమస్యలు సోకుతున్నాయి. దీనికి తగినట్లుగా దూరంగా ఉన్న పీహెచ్‌సికి నడిచి వెళ్లే ఓపిక లేక మంచాల్లోనే పడుకుంటున్నారు. మరీ

>>2

# గోదావరిని చల్లుకోండి.. బుద్ధి వస్తుందేమో!

కెసిఆర్, హరీష్‌రావుకు చిత్తశుద్ధి లేదు

సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

తొలిపంప్‌హౌస్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

మూడో పంప్‌హౌస్‌ను స్విచాన్ చేసిన డి.సిఎం భట్టి



గురువారం సీతారామ ప్రాజెక్టు నుంచి ప్రవహిస్తున్న గోదారమ్మ

**కొత్తగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీరామచంద్రుడి పాదాల చెంతన ప్రవహిస్తున్న పవిత్ర గోదావరి నీళ్లను ఓ సీసాలో నింపి కేసీఆర్, హరీషనరావులకు పంపించాలని, ఈ నీళ్లు చల్లుకున్న తర్వాత అయినా వాళ్లకు బుద్ధి వస్తుందేమోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సీతారామా ప్రాజెక్టు విషయంలో 90 శాతం పనులు తామే పూర్తి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకుల్లారా... ఎక్కడ చేశారో... ఏం చేశారో చూపించండి అంటూ సీఎం సవాల్ విసిరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామం వద్ద రాజీవ్ లింక్ కెనాల్ రెండో పంప్‌హౌస్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం స్విచ్చాన్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. కేసీఆర్, హరీష్‌రావులు కాలయాపన చేశారని, కమీషన్ల కోసం పంపులు, మోటార్లు బిగించారే తప్ప ఏమీ చేయలేదని అన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరిట కోట్లు దండుకుంటున్నారే తప్ప ఎక్కడా పనులు చేయలేదని సీఎం మండిపడ్డారు. గోదావరి జలాలు తాము చల్లుకోలేదని, గోదావరి తల్లే తమను ఆశీర్వదించిందని అన్నారు. తమ ఆలోచనలో ఎలాంటి లోపం లేదని,

>>2


రాజ్‌ఘాట్ వద్ద గాంధీజీకి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ


గురువారం ఎర్రకోట వద్ద అభిమానులతో కరచాలనం చేస్తున్న పిఎం


న్యూఢిల్లీలోని వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# స్వాతంత్ర్య ప్రసంగంలో ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

## వరుసగా 11 సార్లు.. తాజాగా 98 నిమిషాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యదినోత్సవం రోజున జాతినుద్దేశించిన చేసిన ప్రసంగాల్లో కూడా ప్రధానిమోడీ రికార్డునమోదుచేసారు. వరుసగా 11వ సారి 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట బురుజుమీదినుంచి ప్రధాని మోడీ ఈసారి 98 నిమిషాల పాటుప్రసంగించారు. గత స్వాతంత్ర్య దినోత్సవాలతోపోలిస్తే ఆసారి మోడీ సుదీర్ఘ సమయం తీసుకున్నారు. ప్రసంగ అవధిలో కూడా మోడీదే రికార్డుగా నిలిచింది 2016లో మోడీ కేవలం 96 నిమిషాలపాటు ప్రసంగిస్తే 2017లో మోడీ కేవలం 56 నిమిషాల పాటుమాత్రమే ప్రసంగించారు. వరుసగా మూడోసారి పగ్గాలుచేపట్టిన మోడీ ఈసారి కూడా స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేసి దశాబ్దకాలంపైగా జాతీయ పతాకాలు ఆవిష్కరించిన భారత ప్రధానిగా రికార్డునమోదుచేసారు. ప్రధానిమోడీకి ముందు జవహర్‌లాల్ నెహ్రూ 1947లోను, ఐకె గుజ్రాల్ 1997లోను సుదీర్ఘ సమయంపాటుప్రసంగాలుచేసారు. నెహ్రూ 72 నిమిషాలు, గుజ్రాల్ 71 నిమిషాలపాటుప్రసంగాలుచేసారు. గతంలో నెహ్రూ కూడా స్వల్ప వ్యవధి ప్రసంగాలుచేసినవారిలో ఉన్నారు. 1954లో కేవలం 14 నిమిషాలు మాత్రమే నెహ్రూ ప్రసంగిస్తే 1966లో ఇందిరాగాంధీ కూడా 14నిమిషాలపాటుప్రసంగించిన సందర్భాలున్నాయి.

# 'వోకల్ ఫర్ లోకల్'

>> దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని భారత ప్రస్థానంప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధానిమోడీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించినమహనీయులకు దేశం రుణపడి ఉందన్నారు. శతాబ్దాలుగా దేశం బానిసత్వంలో మగ్గిందని స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్లమందిప్రజలు పోరాడారని, ఇపుడు మనదేశ జనాభా 140 కోట్లకుపెరిగిందన్నారు. 140 కోట్లమందిప్రజల కలలను సాకారంచేయాలని, లక్ష్యనిర్దేశంతో ముందుకు సాగాలన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బంది పెట్టాయని, ఈసందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోడీ తన సానుభూతినిప్రకటించారు. 20467 నాటికి వికసిత్‌భారత్ మనందరి లక్ష్యమం అని భారత్‌నుప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలని ప్రధాని అన్నారు. ప్రపంచానికే అన్నం పెట్టేస్థాయికి భారత్ ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని న్యాయవ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్‌స్టేషన్ కల త్వరలో సాకారం కావాలని కోరారు. మనం అనుకుంటే 2047నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని, వికసిత్‌భారత్ 2047 నినాదం 140 కోట్లమందిప్రజల కలల తీర్మానమన్నారు. దళితులు పీడితులు ఆదవాసీలు గౌరవంగాజీవించాలని, వోకల్‌ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం అని ఈ నినాదమే ఇపుడు ఆర్థికవ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిందన్నారు.

మెరుపుదాడులను దేశప్రజలు గర్వంగా భావించారని, అభివృద్ధి బ్లూప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధానిమోడీ తెలిపారు. నేషన్ ఫస్ట్ రాష్ట్ర హిత్ సుప్రీం సంకల్పంతో ముందుకెళుతున్నామని బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చామని భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలో అందరికీ చేరాలని మోడీ ఆకాంక్షించారు. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పంతో ఉందని దేశాభివృద్ధికి కొత్త ఆర్థిక విధానాలు అమలుచేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతిని సాధించామనియువతకు నూతన ఉపాధి అవకాశాలు ఒదుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవిస్తున్నదన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటివరకూ రూ.09 లక్షలకోట్ల రుణాలిచ్చామని, కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని ప్రధాని అన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందలకొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని ప్రైవేటు ఉపగ్రహాలు రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని అన్నారు. మరో 10 కోట్లమంది మహిళలు, కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారని మౌలిక సదుపాయాల్లో పెనుమార్పులు తెచ్చామన్నారు. దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మనకలలు సాకారం అయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షలకంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ ప్రమేయం అతితక్కువ ఉండేలా పౌరసేవలు ఉంటాయని ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలోభారత్‌పాత్ర పెరిగిందనిప్రధాని అన్నారు. ఒకప్పుడు మొబైల్‌ఫోన్లు దిగుమతిచేసుకున్నామని, ఇపుడు మనమే ఎగుమతిచేస్తున్నామన్నారు. వైద్యవిద్యకోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళుతున్నారని, విద్యకోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టంచేసారు. వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్‌ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించేస్థాయికి మన రైతులు చేరుకున్నారన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే భయపడే పరిస్థితి తెస్తామని హెచ్చరించారు. 5జితోనే ఆగదని, కమ్యూనికేషన్ల వ్యవస్థలో 6జిపైనా అధ్యయనం కొనసాగుతోందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను రూపొందిస్తామని ప్రధాని పేర్కొన్నారు.

# మాట ఇచ్చాం.. పూర్తి చేశాం

>> భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకే కృష్ణా జలాలు రాని సమయంలో గోదావరి జలాలు ఉపయోగించుకునేలా లింక్ కెనాల్‌ను ప్రారంభించుకున్నామన్నారు. ఎన్ని వేల కోట్లు అవసరమైనా వరదలాగా నీళ్లు పారించి, రెండేళ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఏడు లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని స్పష్టం చేశారు. మున్నేరు నది మీద గ్రావిటీ ద్వారా 32 టీఎంసీల నీరు ఉపయోగించే అవకాశం ఉంది, సాంకేతిక నిపుణులతో చర్చించి గ్రావిటీ ద్వారా నీళ్లు తెచ్చి ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి, డోర్నకల్ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా 15టిఎంసీల రిజర్వాయర్ నిర్మిస్తామని అవసరమైన ప్రణాళికలు రచిస్తామన సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తమది మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వమన్నారు. హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఏడాదిలోగా 65వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు వేసిందన్నారు. ఖమ్మం జిల్లాలో బిఆర్‌ఎస్‌కు మిగిలింది గాడిద గుడ్డేనని రేవంత్‌రెడ్డి అన్నారు. అయినా బీఆర్‌ఎస్ తీరు మారలేదన్నారు. బావ, బామ్మర్దులు అబద్దాలు చెప్పుకుంటూ ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటే బీఆర్‌ఎస్‌ను సమూలంగా పెకిలించి బంగాళాఖాతంలో విసిరేసి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తెలంగాణలో బీజేపికి జాగా లేదని, కార్యకర్తలు అండగా ఉంటే బీజేపిని బొందపెట్టేది పెద్ద సమస్య కాదన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విసిరిన సవాల్‌తో నేను ఏకీభవిస్తున్నా.. వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలపై ఏ సెంటర్‌లోనైనా చర్చకు సిద్ధం.హరీష్, కేటీఆర్ ఎవరు వస్తారో రండి, అమర వీరుల స్థూపం వద్దనైనా చర్చకు సిద్ధం. హరీష్‌రావు రాజీనామా చేయ్, సిద్దిపేట ఉప ఎన్నికల్లో నిన్ను ఓడించి తీరుతాం. అధికారంలో ఉన్నప్పుడు మీకు ప్రజల కష్టాల తెలియలేదు. అధికారం పోయాక మీ వాళ్లకు నొప్పి తెలుస్తుంది. బీఆర్‌ఎస్ అబద్దపు ప్రచారాలను నమ్మొద్దు. నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది. రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత నాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల,ఎస్‌ఎల్బీసీ టన్నెల్, సీతారామ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాధి అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**ప్రాజెక్టులపై చర్చకు బీఆర్‌ఎస్ సిద్దమా: డిప్యూటీ సీఎం మల్లు భట్టి**

కాంగ్రెస్ హయంలో నిర్మించిన ప్రాజెక్టులు, బీఆర్‌ఎస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులపై బీఆర్‌ఎస్ చర్చకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవాల్ చేశారు. మీ మానస పుత్రికలు అవినీతిమయం, మా ప్రాజెక్టులు ప్రజలపరం అని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రంలో ఏఏ ప్రాజెక్టులు ప్రారంభించాం, తక్కువ ఖర్చుతో ఏమి పూర్తి చేశాం, చర్చకు ఎక్కడైనా, ఎప్పుడైనా తాను, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చకు సిద్ధమని ప్రకటించారు. వైరాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సీతారామ గురించి హరీష్‌రావు, కేటీఆర్ సహా ఒకరిద్దరు ఇప్పుడు మాట్లాడుతున్నారు. అది మా మానస పుత్రిక అని టీఆర్‌ఎస్ వాళ్లు చెబుతున్నారు. సీతారామ మీ మానసపుత్రికే 2014కు ముందు కాంగ్రెస్ హయంలో వైఎస్ ఖమ్మంజిల్లాకు నీళ్లివ్వాలని ఇందిరాసాగర్‌కు రుద్రంకోట దగ్గర పునాది వేశారు. రాజీవ్‌సాగర్‌కు దుమ్ముగూడెం దగ్గర పునాది వేశారు. ఈ రెండు ప్రాజెక్టులు రూపాంతరం చెంది సీతారామగా మారింది. బీఆర్‌ఎస్ ఇప్పుడు చెబుతున్న గొప్పలెంటో రాష్ట్ర ప్రజలకు చెబుతాం అని సిఎం అన్నారు.

**రెండేళ్లలో సీతారామ పూర్తి చేస్తాం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

సీతారామ ప్రాజెక్టులో మిగిలిన పనులను రెండేళ్లలో పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజవకవర్గాలకు గోదావరి నీళ్లిస్తామని రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు రావలన్నది దశాబ్దాల కల అని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్‌హయంలో 4లక్షల ఎకరాలకు నీరిచ్చేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ మొదలు పెట్టి దాదాపు రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తే రీడిజైన్ పేరుతో అంచనాలు పెంచి బీఆర్‌ఎస్ మోసం చేసిందన్నారు.

**మడమ తప్పకుండా రుణమాఫీ చేశాం. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీఇచ్చి ఆగస్టు 15నాటికి మడమ తిప్పకుండా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ స్విచ్ ఆన్ చేసేందుకు అవకాశం కల్పించినందుకు సీఎం, ఇతర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో 99శాతంతో 36 సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించడమే కారణమన్నారు.

**కుతంత్రాలతో కేసీఆర్ పదేళ్లలో చుక్క నీరివ్వలేదు: మంత్రి పొంగులేటి**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కాదని గత పదేళ్ల పరిపాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని కుట్రలు, కుళ్లు, కుతంత్రాలు పన్నినా పదేళ్లలో ఖమ్మంజిల్లాకు చుక్కనీరు ఇవ్వలేదని రాష్ట్ర, రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టిన ప్రాజెక్టుని, మళ్లీ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులు మీదనే ప్రారంభించుకోవడం జిల్లా ప్రజలందరికి ఎంతో సంతోషదాయకమన్నారు.

**రుణమాఫీ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఒకే పంట కాలువలో రూ.2లక్షలోపు రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేసి చూపించడం తమ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శమి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భారతదేశంలో ఒక నెల, ఒకే పంట కాలంలో రూ.31వేల కోట్ల రుణమాఫీ చేస్తామంటే ఎవరు నమ్మలేదని, సీఎం డిప్యూటీ సీఎం ఏం చేశారో తెలియదు కానీ ఒకే నెలలో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారని అన్నారు. శ్రీరాముడి చంద్రుడి సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టేందుకు ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ఎంతో కసరత్తు చేశారని కొనియాడారు. రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు కావాలని 32 బ్యాంక్‌లను అడిగితే 42లక్షల ఖాతాలు ఇచ్చారని, అవన్నీ చూస్తే సుమారు రూ.31వేలకోట్లు అవుతుందని తెలిసిందని, అయినా సీఎం రేవంత్‌రెడ్డి వెనుకడుగు వేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేయకపోతే ప్రభుత్వానికి అర్ధమే ఉండదని అన్నారని ఆ వార్త ఫలితమే వైరా గడ్డ మీద రైతుల రుణమాఫీ పండుగ అన్నారు.


గురువారం సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను స్విచాన్ చేస్తున్న సిఎం రేవంత్.చిత్రంలో మంత్రులు

# గోదావరిని చల్లుకోండి.. బుద్ధి వస్తుందేమో!

>> క్రూరత్వం లేనందువల్లే అన్ని సజావుగా జరిగాయన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు డిపాజిట్లు లేకుండా బీఆర్‌ఎస్ నాయకులను ఓడించినా వారికి ఇంకా బుద్ధి రాలేదన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని గొప్పగా జరుపుకునే పంద్రాగస్టు నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేర్చే సీతారామా ప్రాజెక్టు ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నీళ్లతో పాటు నిధులు కూడా పారిస్తాననిస్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్‌హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. పదేళ్ల అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టు డీపార్ ఇవ్వలేదని, కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్ష నెరవేర్చే సీతారామా ప్రాజెక్టును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో 80 శాతం, 60 శాతం, 40 శాతం, 20 శాతం పూర్తైన ప్రాజెక్టులను గురించి ప్రాధాన్యత క్రమంలో పూరినత చేస్తామని సీఎం స్పష్టం చేశారు. హరీష్‌రావు... ఖబడ్దార్... అభినందించకపోయినా పర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా, ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశాడని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం ఇల్లాకు నీళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెప్తున్నారని మండిపడానదరు. ఆ పార్టీ నేతలు నీళ్ల కోసం ఆందోళన చేయలేదని, నాగార్జున సాగర్ నీళ్లు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టామని, లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామన్నారు.

కృష్ణా జలాలు రాకపోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు అందే అవకాశం ఉందని, పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయతీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.9.40,
మూల మ.12.43,
వర్జ్యం ఉ.11.08-12.44,
2) రా.9.57-11.29
దు.ఉ.8.32-9.23, 2) మ.12.46-1.37,
శుభసమయం : ఉ.6.30-7.15,
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్య విషయాలలో జాగ్రత్త.

**వృషభం :** ముఖ్యమైన విషయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్పధన లాభం.

**మిథునం:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి.

**సింహం:** మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి.

**తుల :** ఎంత కష్టించినా ఫలితం అంతంత మాత్రమే. భూవివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** భూములు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లభిస్తాయి. వాహనాల కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశ్వవేదికపై తెలంగాణ బ్రాండ్

>> పునరుద్ధరించడమే మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యతతగా భావించామని, భౌతకంగా కంచెలు తొలగించడమే కాదు, మానసిక బానిసత్వ సంకెళ్లు తెంచేశామన్నారు. పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ ఈ రోజు తెలంగాణలో ఉందని, పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామన్నారు. మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నాం, ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నాం,ఇది ప్రజాస్వామ్యం అన్న స్ఫూహ,స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవవస్థ పూర్తిగా విధ్వంసమై ఉందని, గత పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగిందని, రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబర్ నాటికి దాదాపు రూ.7లక్షల కోట్లకు చేరిందన్నారు. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు స్వస్థత చూకూర్చడం కోసం ఆర్థిక పునరుజ్జీవనం అవసరమని, ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యామని, తక్కువ వడ్డీలతీఓ రాష్ట్రాభివద్దికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై సానుకూల చర్చలు జరిగాయన్నారు. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోమన్నారు. ఇటీవల పెట్టుబడుల సాధన కోసం అమెరికా,దక్షిణ కొరియాలో పర్యటించామన్నారు. దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యామన్నారు. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను వారికి పరిచయం చేశామన్నారు. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి హైడ్రా ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత చెప్పుడు మాటలు విని మీ భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని, ఎవరి ఉద్యోగాల కోసమో... మీ జీవితాలను బలి చేసుకోవద్దని,ఇప్పటికే గడిచిన పదేళ్లుగా నష్టపోయారని, పెద్దన్నగా మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి, వాటిని పరిష్కరించే బాధ్యత నాది అన్నారు. జాబ్ కాలెండర్‌ను ప్రవేశపెట్టామని, దాని ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతి ఏటా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయబోతున్నామన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తు.చ తప్పకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వంలో మేం కుదురుకోక ముందే,ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకోక ముందే హామీ ఇచ్చిన గ్యారెంటీలలో రెండు గ్యారెంటీల అమలు ప్రారంభించిన ఘనత ప్రజాప్రభుత్వానిది, బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే 2 గ్యారంటీలను అమలు ప్రారంభించామన్నారు. ఆడ బిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, ఈ పథకం ద్వారా జూలై ఆఖరు నాటికి మహిళలకు రూ.2,619 కోట్ల ఆదా చేయగలిగామని,ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చామన్నారు.రాజీవ్ ఆర్యోశ్రీలో వైద్య చికిత్సల పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని, ఈ పథకంలో కొత్తగా 163 చికిత్సలను చేర్చామన్నారు. ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో మహాలక్ష్మి పథకంలోని మరో పథకం రూ.500లకే వంటగ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని, 43 లక్షల మందికి ఈ పథకంతో లబ్ది చేకూర్చుతోందన్నారు.సిబ్సిడీకింద లబ్దిదారులు ఉపయోగించిన 85లక్షల 17వేల 407 సిలిండర్లకు రూ.242 కోట్లు చెల్లించామన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నామని, రుణమాఫ్ఫ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారు. రూ.2లక్షల వరకు అమలు చేసి చూపిస్తున్నాం. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కావడం లేదదని,అలాంటి వారిని గుర్తించి అందజేస్తామన్నారు. కలెక్టరేట్లలో కౌంటరు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.


గురువారం గోల్కొండ కోటలో విద్యార్థులతో కరచాలనం చేస్తున్న సిఎం రేవంత్

**త్వరలో రైతు భరోసా**

విధివిధానాలు రూపొందించి, అర్హులైన అందరికీ రైతు భరోసా అందిస్తామని, గత ప్రభుత్వం అనర్హులకు రైతుబంధు ఇచ్చిందని, త్వరలో రైతు భరోసా పథకాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. సన్నరకం వరి సాగును ప్రోత్సహించేందుకు రూ.500 బోనస్ చెల్లిస్తాం, దీని కోసం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించాం అని చెప్పారు. పెండింగ్ ధరని దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం తీసుకురావాలని భావిస్తున్నామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు కఠిన నిర్ణయాలు తీసుకున్నామని, టి-న్యాబ్‌ను బలోపేతం చేశామన్నారు. సైబర్ మోసాలు,నేరాల బారిన పడిన వారికి సహాయం కోసం 1930 నంబర్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అంగన్వాడీలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మిస్తామన్నారు. ఇటీవలే స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశామని, ఇది విప్లవాత్మక మార్పులకు మలుపు కాబోతుందన్నారు. స్కిల్ వర్సిటీకి అనంద్ మహీంద్రాను చైర్మన్‌గా నియమించామన్నారు.

# మంచం పట్టిన మన్యం

>> తీవ్రమైతే మంచం మీద పడుకోబెట్టి దాంతో బాధితులను ఆసుపత్రికి తీసుకువచ్చినా అక్కడ వైద్య సిబ్బంది సక్రమంగా అందుబాటులో ఉండటం లేదని చెబుతున్నారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ్యాపించడంతో గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చర్ల మండలంలోని పలు పల్లె పల్లెల్లో వందలాది మంది మంచాలు పట్టినట్లు సమాచారం. పలువురు గిరిజనులకు ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో భయంతో వణుకుతున్నారు. ఈ విధంగానే ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాల్లో విషజ్వరాలు, విరోచనాలు, దగ్గు, వాంతులు తదితర వాటితో గిరిజనులు అనారోగ్యం బారిన పడ్డారు.

# A Unified Platform for Manufacturing – Explore Three Top Exhibitions Together

## HIMTEX

Hyderabad International Machine Tool & Engineering Expo

*Empowering Engineering Excellence*

## 16 - 19 August 2024

### Region's Biggest Machine Tool & Engineering Expo.



Supported by: MTMA, LMTMA Ludhiana Machine Tool Manufacturers Association, JIA

Platinum Partner: BFW

Diamond Partner: SIL

Lubricant Partner: Mobil

Gold Partners: GISHNU, KTM Technology & Innovations (India) Pvt. Ltd.

Silver Partners: DMPL, Vivek Machine Tools

Compressed Air Partner: KOMTER

## IPEC

(INDIA PROCESS EXPO & CONFERENCE)

*elevating transformative engineering*

## 16 - 18 August 2024

Organised by HITEX AceUrban Group

## Eco Sustain Expo 2024

*Sustainable Solutions for a Greener Tomorrow*

## 16 - 18 August 2024

### Discover the Latest Advancements in Process Engineering



Supported by: SME Chamber of India, IIChE, iipe

Supporting Association: PPMAI, aIAI All India Association of Industries, JIA, CIA

Sponsor: GI, Poland fruits

### A Transformative Gathering of Minds Dedicated to Shaping a Sustainable Future



Supported by: iFEVA, iipe, T-Hub, GHMC

Supporting Association: NSWAI, JIA

Eco System Partner: The Wash India Collective, WE HUB

**Register Now to Visit**

Supported by: Government of Telangana

Media Partner: ads & events COMPLETE BUSINESS SOLUTIONS

**Venue: HITEX, Hyderabad**

**Scan for Location**

- Aged under 18 years and Infants in arms are NOT ALLOWED
- FREE ENTRY
- Timing 10 am to 6 pm

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతుంటారు.

-అరిస్టాటిల్

# చిధ్రమవుతున్న చిన్ననీటి వనరులు?

పాలకుల అలక్ష్యం, ఆశ్రితపక్షపాతం, అవినీతి కారణంగా ఒకనాడు దేశంలో కోట్లాది ఎకరాలకు సాగునీరు అందించిన లక్షలాది చిన్ననీటి వనరుల్లో అధికశాతం ఆక్రమణలకు గురై అదృశ్యమై పోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఎన్ని చెరువులు,కుంటలు లాంటి చిన్ననీటి వనరులున్నాయి? ప్రస్తుతం ఎని ఉన్నాయి? ఉన్నవాటిలో ఎన్ని సాగునీరు అందిస్తున్నాయి? పరిశీలిస్తే దాదాపు సగానికిపైగా అదృశ్యమైపోయాయని చెప్పొచ్చు. వాటి స్థానాల్లో కొన్ని ప్రాంతాల్లో కాలనీలకు కాలనీలే వెలిస్తే మరికొన్ని ప్రాంతాల్లో చిన్ననీటి వనరుల కట్టలను తెంచివేసి సాగుభూములుగా మార్చుకున్నారు.ఉన్నవాటిని కూడా కాపాడేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్రపాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దశాబ్దాల తరబడి మరమ్మత్తులకు నోచుకోని చిన్ననీటి వనరులు వేల సంఖ్యలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే తెలంగాణకు సంబంధించి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా పూడికలు తీయించే కార్యక్రమం చేపట్టి మరమ్మత్తులు కూడా చేయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువుల స్థానంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు గతవారం రోజులుగా గట్టి ప్రయత్నమే చేస్తున్నది. భారత్‌లో ఒకనాడు చెరువుల సంఖ్యలోనూ వాటి కింద సాగు అవుతున్న విస్తీర్ణంలోనూ ఉమ్మడి రాష్ట్రం ఎంతో ముందు ఉండేది. ఆనాటి పాలకులు చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాము ఖ్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రమేపీ చిన్ననీటి వనరులపై శ్రద్ధతగ్గిపోయిందని చెప్పొచ్చు. అందులో ముఖ్యంగా ఆయా ఆయకట్టులోని రైతులను భాగస్వాములను చేయకుండా చేపట్టిన మరమ్మత్తులు కాంట్రాక్టర్లకు కల్పతరువుగా మారిపోయింది. అందుకే ఎన్నో చిన్న నీటి వనరులకు మరమ్మత్తులు చేసినట్లు రికార్డుల్లో లక్షలాది రూపాయలు వెచ్చించినట్లు రాసినా వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఖర్చుపెట్టలేదు. చిన్ననీటి వనరులు అంతరించిపోతున్నాయనే విమర్శలు వెల్లుబుకడంతో దేశంలో చెరువులకు మరమ్మత్తు చేసి పునరుద్ధరణకు సంబంధించి ప్రత్యేక పథకం అమలుకు శ్రీకారం చుట్టినా పాలకులు క్షేత్రస్థాయిలో అంతగా ఉపయోగించలేకపోయారు. సాక్ష్యాత్తు కేంద్ర మంత్రిత్వశాఖే ఆనాడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒకదశలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న సమస్యలేమిటో తెలుసుకోవాలని, చెరువులపై అధ్యయ నం చేసిన స్థాయీసంఘాన్ని ఆదేశించిందంటే అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా ఈ చిన్ననీటి వనరులపై అధ్యయనం చేసినకేంద్రం నియమించిన స్థాయీసంఘం ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లింది. ఉమ్మడిరాష్ట్రంలో డెబ్బైఐదువేల ఏడువందల అరవై ఒక్క చెరువులు, చిన్ననీటి వనరుల ద్వారా 16.4 లక్షల హెక్టార్ల సాగునీరు అందేదని ప్రస్తుతం ఎన్ని చిన్ననీటి వనరులున్నాయో వాటికింద ఏమేరకు సాగవుతుందో ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన రికార్డులు లేవనిపదేళ్ల క్రితమే స్పష్టం చేసింది. ఈ చెరువుల మరమ్మత్తుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా అప్పటి పాలకులు ఏమాత్రం ఉపయోగించుకోలేకపోయారని స్థాయీసంఘం ఆ నివేదికలో వెల్లడించింది. ఉమ్మడి రాష్ట్రానికి ప్రపంచబ్యాంకు రుణం ఇరవైఐదు శాతం, కేంద్రం నిధులుకలిపి వెయ్యి నలభైనాలుగువేల కోట్ల రూపాయలతో మూడువేల చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని 2007-08లోప్రారంభించగా,2014 ఆరంభం నాటికి కేవలం ఆరువేల ఎనిమిది వందల తొంభైఆరు చెరువులే మరమ్మత్తులకు నోచుకున్నాయని నివేదికలో వెల్లడించారు.అంతేకాదు వ్యవసాయవ్యర్థాలు, వ్యవసాయ రసాయనికాలు, మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలతో చాలాప్రాంతాల్లో చెరువులు నిండిపోయి నిరుప యోగంగా మారిపోతున్నాయని,భూగర్భజలాలు కూడా కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది.స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటికికూడా ఎవరు అధికారంలోఉన్నాభారీ ప్రాజెక్టుల విషయంలో తీసుకున్నశ్రద్ధ పదోవంతు కూడా ఈ చిన్ననీటి వనరుల విషయంలో తీసుకోవడంలేదనే విమర్శను కొట్టివేయలేం. కొన్ని మరమ్మత్తులకు నోచుకోక వరద నీటికి పడినగండ్లు పూడ్చేవారులేక,మరికొన్ని సాగుకోసమో,లేక ఇళ్లపట్టాల కోసమో ఆక్రమణకు గురై వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రపరిశీలిస్తే చిన్ననీటి వనరులకు మన పెద్దలెంత ప్రాధాన్యం ఇచ్చారోఅర్థమవుతుంది. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతోప్రాధాన్యత ఇచ్చారు.వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళికపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్టవేసి నీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటుచేయడం,అవి నిండితేఅలుగు ద్వారా మరొక కుంటలోకి నీటిని మళ్లించడం ఇలా కుంటలు, చెరువులు ఏర్పాటుచేశారు. వర్షాలవల్ల వస్తున్ననీటిని అంచనావేసి చిన్న,పెద్ద చెరువులను నిర్మించారు. రాజుల తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి భూములను బట్టి వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. కొత్త చిన్ననీటి వనరులను నిర్మించకపోతే పోయారు ఉన్నవాటిని కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతిపాదనలు, ప్రణాళికలు కాగితాల్లో తయారు చేసుకుంటే సరిపోదు. ఆచరణ రూపం దాల్చాలి. నీరు లేకుండా మనిషి మనుగడే కాదు నాగరికత ఊహించడం కష్టం.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం.



బైరన్

## ప్రజావాక్కు



### వైద్యుల దుస్థితి

**కోల్‌కతా** నగరంలో ఆర్‌జికార్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలోవిధుల్లోఉన్న మహిళావైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దారుణ సంఘటన దేశాన్ని దిగ్భ్రాంతికి, తీవ్ర ఆందోళనకు గురి చేసింది.దేశంలో ఎలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో,రక్షణ కొరవడిన స్థితిలో వైద్యులు,ఆరోగ్య సిబ్బంది ముఖ్యంగా మహిళలు విధుల్ని నిర్వహించాల్సి వస్తుందో ఇంకోసారి తేటతెల్లం చేసిన దుర్ఘటన. ఆపీజీ వైద్య విద్యార్థి36గంటలుగా విధుల్లో ఉన్నారు. అర్ధరాత్రి దాటాక కాసేపు సెమినార్‌రూమ్‌లో విశ్రమించిన సమయంలో దారుణ సంఘటనకి బలయ్యారు. నగరం మధ్యలో ప్రభుత్వఆస్పత్రిలో తమకి బాగా పరిచయమైన స్థలంలో తమ రక్షణకి ఇంతతీవ్రమైన ప్రమాదం ఉంటుందని ఆమె కలలో కూడా ఆనుకుని ఉండరు. అక్కడ సిసి కెమెరాలు పనిచేయడంలేదట.ఆగంతకులు రాకుండా సరిపడా భద్రత, సరైన వెలుతురు లేనిక్యాంపస్. ఇవన్నీ ఆ కిరాతక చర్యకు దోహదపడ్డాయి.ఇది వ్యవస్థాగత లోపం.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### డ్రైనేజీ సమస్యలను తీర్చండి

**తెలంగాణ** రాజధానికి మరిన్నిహంగులంటూ ప్రభుత్వం సేకరిస్తామంటున్న వివరాలుతమవద్ద ఉన్నవే. ఇంటిపన్ను, కరెంట్, నీటి బిల్లులు మొదలైన ఆన్‌లైన్‌లో చెల్లించిన సమాచారం ప్రింట్‌వుట్లు తీసి పెట్టుకోవడం ఓపని. అదనంగా డిఫాల్టులుప్రభుత్వానికి తెలియందికాదు.మేకను మేపేది బలికేనని జనానికి తెలుసు. రోడ్లపైకి వస్తున్న డ్రైనేజీ చిన్న వానకు మునకలేస్తున్నా రోడ్లను సరిచేయడం సవాలుగా తీసుకుంటే ఏలిన వారిని తలుచుకుంటారు జనం.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### నిరాశ పరిచిన తీర్పు

**ఎంతో** శ్రమకోర్చి ఒలింపిక్స్‌లో బంగారు పతక అర్హత చేజార్చుకున్న భారత్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ కేవలం వంద గ్రాముల బరువే ఆమెపై అనర్హత వేటు వేసింది. అప్పటికి చాలా కష్టపడి ఎన్నో ప్రయాసలు,ప్రయత్నాలు చేసి బరువుతగ్గినా ఆ వందగ్రాముల బరువే భారమైంది.ఆమె దీనిపై కౌన్సిల్‌లో అప్పీల్‌చేసింది. తీర్పుని వాయిదాలు వేసి ఆమెతోపాటు భారత దేశ ఆశలని ఆశ నిరాశపరిచారు. ఆమెని వెన్నుతట్టి మరో విజయానికి ప్రోత్సహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### హామీలను నెరవేర్చాలి

**ఎపిలో** మూడు పార్టీలకూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి నెల దాటిపోయినా వారిచ్చిన హామీఅమలుకు నోచుకోలేదు.అధ్యయనం అంటు కాలయాపన చేస్తూ వచ్చారు. మరికొన్ని పథకాల విషయంలోను వారి తీరు ఇలానేఉంది. మాట మార్చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.అయితే తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండోరోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆ వెంటనే యువతకు ఉద్యోగ అవకాశాలు. ఆసరా పథకం ద్వారా డబ్బులు అందిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మధ్యనే రైతు రుణమాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చారు. కొందరి రైతుల రుణాలను మాఫీ చేశారు. దశలవారీగా రైతులందరి రుణాలు మాఫీ చేసి తీరు తామని అంటున్నారు. అయితే బిజెపి నాయకులు ప్రతి రోజూ విమర్శలు చేస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### బాధ్యతను విస్మరిస్తున్న నాయకులు

**తమ పార్టీ** ఎన్నికల్లో ఓడి అధికార పక్షం నుంచి ప్రతిపక్షంలోకి రావటాన్ని బిఆర్ఎస్ నాయకులు భరించలేకపోతున్నారు. ప్రతిపక్ష స్థానంలో కూర్చోవటం అంటే ముళ్లపై కూర్చోవడంలా భావిస్తూ బాధపడుతున్నారు. ప్రభుత్వానికి సహకరించడం పోయి వారు చేస్తున్న ప్రతిఒక్క పనిని విమర్శిస్తున్నారు. అడ్డు తగులుతున్నారు. మరో ప్రతిపక్ష పార్టీ అయిన బిజెపి కూడా ఇలానే ఉంది. రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడంలో భాగస్వాములు కావలసిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు తమ బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తున్నారు. ఇది సమంజసం కాదు. ప్రతిపక్ష స్థానంలో కూర్చోవటం ఎంతటి వారికయినా తప్పదని ఈ పార్టీల నాయకులు గ్రహించాలి.

-మిథునం, హైదరాబాద్

### పన్నుల మోత

**గత** కొంతకాలంగా కేంద్రప్రభుత్వం వారుదాదాపు ప్రతి వస్తువుపై పన్నులమోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతి వస్తువుపై కేంద్రప్రభుత్వం ఎడాపెడా జిఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు.

-బి. మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలంగాణ ఐజీఎస్టీలో భారీ మోసం!

**ఐఐటీ హైదరాబాద్ తయారు చేసిన అప్లికేషన్ సర్వర్‌లోని వివరాలు స్పెషల్ ఇనీషియేటివ్స్ వాట్సాప్ గ్రూపులోకి వెళ్లాయని తేలింది. వాణిజ్య పన్నుల శాఖలో చాలా అక్రమాలు జరిగినట్లుగా అల్గారిథమ్ గుర్తించిన విషయం ప్రొఫెసర్ శోభన్‌బాబుకు తెలుసు. ఆ డేటాను ట్రాన్స్‌ఫర్ చేయాలని వాణిజ్య పన్నులశాఖ ఎన్నిసార్లు అడిగినా చేయలేదు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ఫిబ్రవరి 8న మెయిల్లో స్పందిస్తూ, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాలనే వాణిజ్య పన్నుల శాఖాధికారులు అనుసరిస్తున్నట్లు చెప్పారు. ఈ పరిణామాలన్నీ నిశితంగా పరిశీలిస్తే సోమేశ్‌కుమార్‌కి కృష్ణ జన్మభూమికి వెళ్లక తప్పదని తెలుస్తుంది.**



మన్నారం నాగరాజు

తెలంగాణలో ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఎగవేత ద్వారా రూ. వెయ్యి కోట్ల మోసం జరిగినట్లు తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ విభాగం తెలిపింది. ఈ వ్యవహారంపై నమోదైన కేసులో తెలంగాణ ప్రభుత్వ మాజీప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పేరును ఏ5గా పోలీసులు చేర్చారు. ఇదే కేసులో ఏ1గా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఏ2గా ఉపకమిషనర్ ఎ.శివరామ్ ప్రసాద్, ఎ3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్ కంపెనీలు ఉన్నాయి. ఈ కుంభకోణంపై వాణిజ్య పన్నుల శాఖ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీపిఎస్ (సెంట్రల్ క్రైం స్టేషన్) పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ట్యాక్స్‌లను సొంత జేబులోకి తీసుకోవడం మహాపాపం. అటువంటి పాపానికి పాల్పడటం, వారిని శిక్షించడం అనివార్యమని చెప్పకతప్పదు. వ్యాపారుల నుంచి వాణిజ్య పన్నుల శాఖ గూడ్స్ అండ్ సర్వీస్‌ట్యాక్స్‌లో భాగంగా సిజిఎస్టీ, ఎస్జీఎస్టీ, ఐజీఎస్టీ, సెస్ వసూలు చేస్తూ ఉంటుంది. బిగ్ లీఫ్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ మానవ వనరులను సరఫరా చేస్తుంటుంది. ఈసంస్థ పన్ను చెల్లించకుండానే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకుందనేది ఆరోపణ. 2023 డిసెంబరులో ఆ కంపెనీ పన్నుల చెల్లింపుపై చేసిన ఆడిట్‌లో రూ.22.51 కోట్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకున్నట్లు తేలింది. ప్రభుత్వానికి ఎలాంటి పన్నులూ చెల్లించకుండానే ఈ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకున్నట్లు వాణిజ్య పన్నుల శాఖాధికారులు తేల్చారు. దీని మీద విచారణ ప్రారంభించిన వాణిజ్య పన్నుల విభాగం, మరికొన్ని కంపెనీలు కూడా ఈ తరహాలోనే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొంది భారీ కుంభకోణానికి పాల్పడినట్లు గుర్తించారు. కొందరు వ్యాపారులు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను వివిధ రకాలుగా క్లెయిమ్ చేసుకుని మోసానికి పాల్పడ్డారనివాణిజ్య పన్నుల శాఖ, సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ కమిషనర్ రవి కానూరి మీడియాతో తెలిపారు. వ్యాపారులు ఏదైనా వస్తువు కొన్నప్పుడు తమ పెట్టుబడిపై కొంత పన్ను కడుతుంటారు. ఆ వస్తువును ప్రాసెస్‌చేసి మరొక రాష్ట్రానికి విక్రయించినప్పుడు మళ్లీ అమ్మకం పన్ను చెల్లిస్తారు. దీంతో కొనుగోలు పన్నును ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీన్ని అవకాశంగా తీసుకొన్ని కొందరు వ్యాపారులు వస్తువుల కొనుగోలు, అమ్మకాలను కేవలం కాగితాలపైనే చూపించి ఇన్‌పుట్ క్రెడిట్‌ను పొందినట్టు తేలిందన్నది తెలిసిందే. ఇలా మొత్తం 11 కేసులకు సంబంధించి రూ. 400 కోట్ల కుంభకోణం జరిగినట్టు గుర్తించినట్లు సిసిఎస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ద్వారా బహిర్గతం అయింది. ఇందులో తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉంది. ఈ సంస్థ కూడా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ విషయంలో అవకతవకలకు పాల్పడిందని అధికారులు వెల్లడించారు. మరింత లోతుగా విచారణ చేయగా దాదాపు రూ.1000 కోట్ల కుంభకోణం జరిగినట్టు తేలిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బోగస్ క్లెయిమ్‌లకు పాల్పడకుండా




ఐఐటీ హైదరాబాద్ సహకారంతో ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వాణిజ్య పన్నుల శాఖ సమకూర్చుకుంది. తెలంగాణలో వ్యాపారుల ట్యాక్స్ రిటర్న్‌లో ఏమైనా తేడాలుంటే ఈ సాఫ్ట్‌వేర్ పసిగడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్‌ను నిర్వహించే ఐఐటీ హైదరాబాద్ వెంటనే ఆ సమాచారాన్ని వాణిజ్యపన్నుల శాఖకు అందిస్తుంది.అయితే బిగ్ లీఫ్ టెక్నాలజీస్ కంపెనీకి సంబంధించి ఆడిట్‌లో ఇన్‌పుట్ ట్యాక్స్ అదనంగా తీసుకున్నట్టు తేలినా, ఈప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లోని 'స్క్రూటీని మాడ్యూల్' రికార్డు చేయలేదు. వాణిజ్య పన్నుల శాఖకు చెందిన అధికారి 2023డిసెంబర్ 26న ఐఐటీలో విచారణ చేశారు.సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పరంగా చేస్తున్న మోసాలు బయటకు రానివ్వకుండా చేసినట్లు విచారణలో తేలింది. సాఫ్ట్‌వేర్‌లో మార్పులకు అప్పటి వాణిజ్య పన్నుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కూడా ఉన్న సోమేశ్ కుమార్‌తోపాటు అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ్ ప్రసాద్ నుంచి వచ్చిన సూచనలే కారణమని, ఆమేరకు స్క్రూటీని రిపోర్ట్సులో ఐజీఎస్టీలో అవకతవకలు రికార్డు కాకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తేలింది అని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రవి కానూరి ఈ వ్యవహారంపై 2024 జనవరి 8న కాశీవిశ్వేశ్వరరావు, శివరామ్ ప్రసాద్‌కువాణిజ్య పన్నుల శాఖ మెమోజారీ చేసింది. ఈ మెమోకు వారిద్దరూ సమాధానం ఇచ్చారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ నుంచి వచ్చిన ఆదేశాలను అనుసరించామని, ఐజీఎస్టీ, సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ,సెస్‌లోటుపాట్లు కప్పిపుచ్చేలా ఒక ఫార్మాట్ ఇచ్చామని వాళ్లుతెలిపారు. ఈవ్యవహారంపై ఆడిట్ విభాగంతోపాటు సీడ్యాక్ (సెంటర్ ఫర్‌డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్)తో పూర్తిస్థాయి ఆడిట్ చేయించింది వాణిజ్య పన్నులశాఖ. జనవరి 30న ఆడిట్ వివరాల మీద చర్చించేందుకు సీడ్యాక్,ఐఐటీ హైదరాబాద్,వాణిజ్య పన్నుల శాఖాధికారులు సమావేశమయ్యారు. సోమేశ్ కుమార్, కాశీ విశ్వేశ్వరరావు,శివరామ్‌ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌గా ఉన్న శోభన్‌బాబుతో స్పెషల్ ఇనీషియేటివ్స్ పేరిట వాట్సాప్ గ్రూపు ఏర్పాటైంది. గ్రూపులో వచ్చే ఆదేశాలను శోభన్‌బాబు పాటించేవారు.ఈవ్యవహారంపై వాణిజ్య పన్నులశాఖ ఇచ్చిన నోటీసుకు కాశీవిశ్వేశ్వరరావు సమాధానం ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యవేక్షణలో వాట్సాప్ గ్రూప్ పనిచేసిందని,2022 డిసెంబర్ నుంచి గ్రూప్ యాక్టివ్‌గా లేదు.ఫొటోలు, ఇతర వివరాల్లేకుండా వాట్సాప్ చాట్ హిస్టరీని ఇచ్చారు. దీంతో అన్నివివరాలు ఇవ్వాలని వాణిజ్య పన్నుల శాఖ మరో మెమోఇచ్చింది. వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చేసిన విచారణలో మాత్రం 2024 ఫిబ్రవరిలోనూ వాట్సాప్ గ్రూపులో చాట్ నడిచినట్లు చెప్పారు. వాట్సాప్ చాట్ హిస్టరీని పరిశీలించినప్పుడు ఐజీఎస్టీ నష్టం గురించి రిపోర్టులు ఉన్నట్లు వాణిజ్య పన్నులశాఖ గుర్తించింది. అక్రమ కేసులు గుర్తించినా రిజిస్ట్రేషన్లు రద్దు చేయవద్దని ఆదేశాలు ఉన్నట్లు తేలింది.దీని ఆధారంగా కాశీ విశ్వేశ్వరరావు, శివరామ్ ప్రసాద్‌ల మొబైల్ ఫోన్లను జీఎస్టీ అదనపు కమిషనర్ ఎన్.సాయికిశోర్ సీజ్ చేశారు. దీనిపై వారిద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్ తిరస్కరణకు గురైంది.సీడ్యాక్ ఇచ్చిన నివేదిక ప్రకారం 75 మంది పన్ను చెల్లింపుదారుల వివరాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చారు. కొందరు అధికారుల, ఉద్యోగుల ఐడీలను కూడా కనిపించకుండా చేశారు.ఐఐటీ హైదరాబాద్,వాణిజ్య పన్నుల శాఖ డాటా బేస్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపురం నుంచి థర్డ్‌పార్టీ నిర్వహించినట్లు తేలింది. దీనికి ఐపి 103.168. 83.131గా ఉంది. పాస్‌వర్డ్ ప్లియాంటోగాఉన్నట్లు తేలింది. ఐఐటీ హైదరాబాద్ తయారు చేసిన అప్లికేషన్ సర్వర్‌లోని వివరాలు స్పెషల్ ఇనీషియేటివ్స్ వాట్సాప్ గ్రూపులోకి వెళ్లాయని తేలింది. వాణిజ్య పన్నుల శాఖలో చాలా అక్రమాలు జరిగినట్లుగా అల్గారిథమ్ గుర్తించిన విషయం ప్రొఫెసర్ శోభన్‌బాబుకు తెలుసు. ఆ డేటాను ట్రాన్స్‌ఫర్ చేయాలని వాణిజ్య పన్నులశాఖ ఎన్నిసార్లు అడిగినా చేయలేదు.ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ఫిబ్రవరి 8న మెయిల్లో స్పందిస్తూ, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శిఇచ్చిన ఆదేశాలనే వాణిజ్య పన్నుల శాఖాధికారులు అనుసరిస్తున్నట్లు చెప్పారు. మొత్తం ఈ వ్యవహారాన్ని మరింత లోతుగా దర్యాప్తు జరిపితే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. ●

# భవిష్యత్తు నిర్ణయాలతో భవితకు భరోసా!

మోటె చిరంజీవి

పాఠశాలల సమూహం నాణ్యమైన విద్యను విశ్వసిస్తుంది. నాణ్యమైన విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఒక రకమైన విద్యగా పరిగణించబడుతుంది. శారీరక, మానసిక, మేధోపరమైన కోణంలో అభ్యాసకుడికి సర్వతోముఖాభివృద్ధిని కలిగించే విద్యఇది. ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సు పదునుగా, మరింత గ్రహణశక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి సమూహం విద్యార్థుల మానసిక కోణాన్ని సుసంపన్నం చేయడానికి అనేక కార్యకలాపాలను నిర్వహించడంజరుగుతుంది. నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. పాఠశాల విద్యపై ప్రభుత్వాల పట్టింపు లేనితనంతో రానురాను విద్యాప్రమాణాలు క్షీణిస్తున్నాయని ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పనితీరు గ్రేడింగ్ సూచికల నివేదిక తేటతెల్లం చేస్తున్నది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు బాగా పడిపోయాయి. సర్కారుబడుల్లో విద్యార్థులు నమోదు అంతకంతకూ తగ్గుతున్నది. జాతి భవిత తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది. కాబట్టి నాణ్యమైన విద్య అందరికీ అందినప్పుడే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై అధికంగా నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉంది. విద్య లేకుండా సామాజిక, ఆరోగ్య, ఆర్థిక, రాజకీయ ప్రగతిసాధ్యం కాదు. కాబట్టి ప్రపంచ భవిష్యత్తుకు విద్యపై పెట్టుబడి చాలా అవసరం. చాలా సంవత్సరాలకుపైగా యాక్షన్ ఎడ్యుకేషన్ అనేది అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రధానంగా బలహీన అట్టడుగు జనాభాకు ప్రాప్తిని ప్రోత్సహించడానికి భూమిపై పనిచేస్తుంది. కార్పొరేట్‌కు దీటుగాప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని విద్యా అంటున్నారు. నాణ్యమైన విద్య పేదరికాన్ని తగ్గిస్తుంది. పర్యావరణాన్ని కాపాడుతుంది. విద్యతో ఎటువంటి వ్యాధులు ధరి చేరకుండా చూసుకోవచ్చు. ఒకవేళ ఏవైనా వ్యాధులు వచ్చినా అతి త్వరగా బాగు చేసుకునేందుకు వీలుంటుంది. తక్కువ ఆదాయ వనరులు గత దేశాల్లోని పిల్లలందరూ చదవగలిగేలా పాఠశాలలకు పంపిస్తే ప్రపంచ



పేదరికం 12శాతం తగ్గుతుంది. పేదలందరూ సెకండరీ విద్యను పూర్తిచేస్తే నాలుగు వందల మిలియన్లకుపైగా ప్రజలు పేదరికం నుండి బయటపడవచ్చు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం పేదల సంఖ్యను సగానికి పైగా తగ్గించవచ్చు. ఒక అదనపు సంవత్సరం పాఠశాల పురుషుల ఆదాయాన్ని కనీసం పదిశాతం, మహిళల ఆదాయాన్ని కనీసం 20 శాతం పెంచవచ్చు. భారతదేశంలోని ప్రతి అమ్మాయి, అబ్బాయికి నాణ్యమైన విద్యను పొందే ప్రాథమిక హక్కు ఉంది. ఇది ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానాన్ని పొందేందుకు, నిర్భయంగా నేర్చుకోవడాన్ని ఆస్వాదించడానికి,వారుఎక్కడినుంచి వచ్చినా వారితో సంబంధం లేకుండా విలువైనదిగా సహాయపడేదే విద్య. పాఠశాలలో విజయవంతమైన పనితీరు సంప్రదాయ అక్షరాస్యత, సంఖ్యానైపుణ్యాలకు అతీతంగా విస్తృత శ్రేణి సామర్థ్యాలు, వైఖరులు, సామాజిక భావోద్వేగ సామర్థ్యాల ద్వారా మద్దతునిస్తుంది. జీవిత నైపుణ్యాలు నేర్చుకోవడానికి గణనీయంగా దోహదం చేస్తాయి. విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలి.విలువలతో కూడిన నాణ్యమైన విద్యఅందించేలా ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలి.ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిలబస్‌లో మార్పులు చేయాలి. ఇందుకోసం విద్యారంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఉంది. విద్య ప్రతిఒక్కరి హక్కు. బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీలు లేకుండా ఈ విషయంలో కఠినంగాఉండాలి. శిథిలావస్థలో ఉన్న భవనాలు,వాటిని పునరుద్ధరించేలా ప్రణాళికలు, నిధులు ఏర్పాటు, పిల్లలకు సురక్షిత తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణలో భాగంగా మరుగుదొడ్లు ఏర్పాటు,బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఏర్పాటు,ఆటలకు అనుకూలంగా క్రీడారంగాన్ని ప్రోత్సహించాలి. ప్రైవేట్ విద్యాసంస్థలతో ప్రభుత్వ స్కూళ్లు పోటీపడేలా, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోని బోధన చేయాలి.విద్యార్థుల హాజరు 100శాతంఉండేలా, డిగ్రీవరకు ఇది కొనసాగేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది, అధ్యాపకులది. ప్రైవేట్ స్కూళ్ల తరహాలో ప్రభుత్వపాఠశాలల్లోకూడా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పిల్లల చదువు ఏ విధంగా ఉందో వారికి తెలియచేయాలి. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు యేటా ప్రతిభాఅవార్డులు అందించి ప్రోత్సహించాలి. అప్పు డే చదివే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది. ●

# మౌలిక సదుపాయాల కల్పనతోనే రాష్ట్రాభివృద్ధి

డా.చిట్యాల రవీందర్

రోడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, వాష్‌రూమ్స్‌పరంగా అభివృద్ధి దిశగా సాగాలి మనదేశం. భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా నిలుస్తోంది. కానీ ఇంకా మౌలిక సదుపాయాలలో కొన్ని లోటుపాట్లు సరిచేసుకోవాల్సినవి ఉన్నాయి. ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ప్రజలకు సరైన వాష్‌రూమ్స్ అందుబాటులో ఉండాలి. ఈ అంశాలు అభివృద్ధి చెందే దేశం నుండి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి చాలా ముఖ్యం. రోడ్ల నాణ్యత, సదుపాయాలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నగరాల్లో ప్రజల రవాణాకు ముఖ్యమైనవి. అభివృద్ధి చెందిన దేశాలలో, ముఖ్యంగా అమెరికాలో ప్రతి పౌరుడికి ఒక సురక్షితమైన, సులభమైన ప్రయాణ మార్గం ఉంది. అక్కడి రోడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అత్యధిక నాణ్యతతో నిర్మించబడినవి. రవాణా సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా గమ్యస్థానానికి చేరుకోగలరు. భారతదేశంలో ఈ అంశాలు ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. పేద ప్రాంతాలు, నగరాల కనీస సదుపాయాలు లేనివారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. ముఖ్యంగా ప్రధాన నగరాలు, మహానగరాలు నుండి ప్రారంభించి ఈ సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వాష్‌రూమ్స్ పరిస్థితి చూస్తే అమెరికా, భారతదేశం మధ్య చాలా తేడాలున్నాయి. అమెరికాలో ప్రతి వెయ్యి మందికి సుమారు 20-25 పబ్లిక్ వాష్‌రూమ్స్ అందుబాటులో ఉంటాయి. ఇవి ప్రధానంగా పబ్లిక్ పార్కులు, మాల్‌లు, ట్రాన్స్‌పోర్టు హబ్‌ల వంటి చోట్ల కేంద్రీకృతం చేయబడ్డాయి. ఇదే సమయంలో భారతదేశంలో ఈ సంఖ్య చాలా తక్కువగా ఉంది. పబ్లిక్ వాష్‌రూమ్స్ అందుబాటులో ఉండటం చాలా పెద్ద సమస్యగా ఉంది. భారతదేశంలో ప్రతి వెయ్యి మందికి సగటున 3-5 పబ్లిక్ వాష్‌రూమ్స్ మాత్రమే ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో ఈ వాష్‌రూమ్స్ సరిగ్గా నిర్వహించబడటం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ కొంత వరకు పర్వాలేదు. 2022లో గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 95.4 శాతం కుటుంబాలకు ఇంటి వద్ద టాయిలెట్ సదుపాయం



ఉందని చెప్పబడింది. కానీ వాస్తవంలో ఇది వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా మారుతుంది. కొన్ని రాష్ట్రాల్లో ర్యాపిడ్ అసెస్మెంట్ చేసినప్పుడు అంచనా గణాంకాలతో పోల్చితే చాలా తక్కువ సదుపాయాలు ఉండటం బయటపడింది. భారతదేశం అభివృద్ధి చెందాలంటే, మౌలిక సదుపాయాల పరంగా రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, వాష్‌రూమ్స్ వంటి అంశాలు ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి జరగాలి. అభివృద్ధి చెందడానికి కావాల్సిన క్రమంలో ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని పథకాలు రూపొందించాలి. ఇంకా అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూస్తే భారతదేశం ఇంకా ఈ దిశలో సాగాల్సిన మార్గం చాలా ఉంది. భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ వంటి పథకాల ద్వారా శుభ్రత, సులభత పెంచే చర్యలు తీసుకుంటోంది. కానీ వాటిని సురక్షితంగా కొనసాగించడం, ప్రతిపౌరుడికి సౌకర్యాలు అందించడం చాలా ముఖ్యం. ఈ ప్రణాళికలు త్వరితగతిన అమలు చేయబడితే, భారతదేశం అభివృద్ధి దిశలో ముందడుగు వేయగలదు. తెలంగాణలో మౌలిక సదుపాయాలు రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, వాష్‌రూమ్స్, జనాభాపరంగా గమనిస్తే తెలంగాణ రాష్ట్రం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. కానీ ఇంకా మౌలిక సదుపాయాలపరంగా కొన్ని సమస్యలు ఉద్భవిస్తున్నాయి. ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, పబ్లిక్ వాష్‌రూమ్స్ విషయంలో ప్రధాన నగరాలు, పట్టణాల్లో ప్రజలకు సమర్థవంతమైన రవాణా, హైజీన్ సౌకర్యాలు అందించేందుకు అవసరవుతున్నాయి. రోడ్లు,ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు తెలంగాణలో కొద్దిగా మెరుగుపడినప్పటికీ ఇంకా చాలాచోట్ల ఈ అంశంలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల్లో రోడ్ల విస్తరణ, కొత్త ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టింది. అయినప్పటికీ వీటి సమర్థవంతమైన నిర్వహణ కోసం ఇంకా ఎక్కువ నిధులు, ప్రణాళిక అవసరం. 2023గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం రోడ్ల పొడవు సుమారు 2,20,000కిమీ కాగా హైదరాబాద్‌లోని ప్రధాన రహదారులు అనేక చోట్ల ట్రాఫిక్ కాంప్లెక్స్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు కలిసి పనిచేసి, ప్రతి పౌరుడికి సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత తీసుకోవాలి. దీంతో రాష్ట్రం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ●



గురువారం శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద స్వాతంత్ర్య సంబరాల్లో ఓ యువకుడు


ఎర్రకోటవద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ


ఎర్రకోటవద్ద జరిగిన స్వాతంత్ర్య సంబరాల్లో భద్రతా దళాల ప్రదర్శన

# కోల్‌కతా ఆర్జీకార్ ఆసుపత్రిలో విధ్వంసం

## ఘటనల్లో తొమ్మిదిమంది అరెస్టు

## ట్రైనీ వైద్యురాలి హత్యాచారం కేసు

## లాఠీఛార్జీలో 15 మందికి గాయాలు



**కోల్‌కత్తా, ఆగస్టు 15:** ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యకళాశాలలో గురువారం ఉదయనే నిరసన ప్రదర్శనలకు దిగిన చోట అల్లర్లు జరిగి విధ్వంసానికి పాల్పడటంతో పోలీసులు తొమ్మిది మందిని అరెస్టుచేసారు. ట్రైనీ వైద్యురాలు దారుణ హత్యాకాండపై జరుగుతున్న దర్యాప్తుకు సంబంధించి కోల్‌కత్తా, దేశంలోని అనేకప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి. బుధవారం రాత్రి 11 గంటల నుంచి ప్రారంభం అయిన ఈప్రదర్శనలు రాను రాను ఘర్షణలతో మునిగిపోయాయి. కొందరు వ్యక్తులు ఆసుపత్రిలోకి ప్రవేశించి దాడులకు దిగారు. వాహనాలపై దాడికి దిగారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించారు. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ ఛార్జిచేసి భాష్పవాయు గోళాలు వదిలారు. కోల్‌కత్తా పోలీసుల్లో 15 మందికూడా గాయాలయ్యాయి. గురువారం ఉదయం పోలీసులు కొందరి ఫోటోలు విడుదల చేసి వారి సమాచారం ఇవ్వాలని వీరంతా ఆసుపత్రుల్లో విధ్వంసానికి కారకులని సోషల్ మీడియాలో కూడా షేర్‌చేసారు. అందులోనూ అనుమానితుల ముఖాలను ఎర్రటి గీతతో వలయం చుట్టిమరీ వదిలారు. ఆతర్వాత వీరిని అరెస్టులు చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. అయితే తొమ్మిది మంది వివరాలను మాత్రమే పోలీసులు విడుదలచేయలేదు. డాక్టర్ అనుభవ్ మొండల్ తనను కూడా పోలీసులు ఫోటోతీసి ప్రచారంచేసారని వాపోయాడు. ఆర్జీకార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జరిగిననిరసనల్లో తాను కూడా పాల్గొన్నట్లు తెలిపాడు.

మా నిరసనలు కొనసాగుతూ మరింత ఉధృతం అయ్యాయని, ఎవరు మాలో భయాలు కలిగించాలని చూసినా వారేమి చేయలేరని ఎట్టి పరిస్థితుల్లోను మాకు న్యాయం జరగాల్సిందేనని అన్నారు. నిష్పాక్షిక విచారణ కోర్టు పర్యవేక్షణలో ఈ ప్రక్రియజరగాలని, ఒక జస్టిస్ ఆధ్వర్యంలో సాగించాలనిమోండల్ తెలిపారు. ఆందోళన చెందాల్సినపనిలేదని, అభూతకల్పనలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎలాంటి హాని జరగలేదని పోలీసులుహెచ్చరించారు. నేరం జరిగినప్రాంతం సెమినార్ గది అని ఎవ్వరూ టచ్‌చేసేందుకు వీలులేదని, ఎలాంటి పుకార్లనుప్రచారంచేయవద్దని, న్యాయపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. బెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్ కూడా గురువారం ఆసుపత్రిని సందర్శించి వైద్యులకు పూర్తి భరోసా ఇచ్చారు. వైద్యులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. వైద్యులు తాము భయాందోళనల్లో ఉన్నట్లు భావిస్తున్నారని, వారి ఆందోళనలకు అర్థం ఉందని గవర్నర్ అన్నారు నేను మీతో ఉన్నాను. మనం కలిసి పోరాడదాం. ఎలాంటి విధ్వంసక చర్యలు వద్దు. సానుకూల దృక్పథంతో ముందుకువెళతామని గవర్నర్ వైద్యులకు సూచించారు.

ఇదిలా ఉంటే దర్యాప్తుచేపట్టిన సిబిఐ అధికారుల బృందం మృతిచెందిన వైద్యురాలి కుటుంబ సభ్యులను కలిసింది. ట్రైనీ డాక్టర్ మృతదేహం గత శుక్రవారం గుర్తించామని, శవపరీక్షలో ఆమె మృతి తెల్లవారుఝామున మూడునుంచి ఐదు గంటలమధ్యలో జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆమె శరీరంపై అనేక గాయాలున్నాయని, మరణానికి ముందు ఆమెను అనేకరకాలుగా హింసించినట్లు తెలుస్తోందన్నారు. సంజయ్‌రాయ్ అనే సివిక్ వలంటీర్‌ను అరెస్టుచేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆతడు మా కస్టడీలోనే ఉన్నట్లు సిబిఐ అధికారులు ఆకుటుంబానికి తెలిపారు. అలాగే ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులు తమ కుమార్తె మృతదేహంలో 150 మిల్లీగ్రాముల సెమెన్ లభించిందని దీన్నిబట్టిచూస్తే ఆమె సామూహిక అత్యాచారానికి గురయినట్లు తెలుస్తోందన్నారు.

ఇప్పటివరకూ ఇతర నిందితులెవ్వరినీ అరెస్టు చేయలేదని హైకోర్టుకు కూడా స్పష్టంచేయడం వల్లనే సిబిఐ దర్యాప్తునకు ఆదేశించారని వారు అధికారులకు తెలిపారు. తమ కుమార్తె మరణంలో కేవలం ఒక్కరి ప్రమేయం మాత్రమే కాదని, సామూహికంగానే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానం ఉందని వారు హైకోర్టుకు, సిబిఐకి కూడా తెలిపారు.

# గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మిగిల్చిన విషాదం

## 40 వేలు దాటిన మరణాలు



**జెరూసలేం, ఆగస్టు 15:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం.. గాజాలో వేల మంది కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపుతోంది. ఓవైపు కాల్పుల విరమణకు ప్రయత్నాలు జరుగుతున్నా.. దాడుల తీవ్రత మాత్రం ఆగడం లేదు. తాజాగా మరణాల సంఖ్య 40 వేలు దాటినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. అందులో ఎంతమంది మిలిటెంట్లు ఉన్నారనే విషయం చెప్పనప్పటికీ.. చిన్నారులు, మహిళలు అధికంగా చనిపోతున్నట్లు సమాచారం. బర్త్ సర్టిఫికేట్ తెచ్చేలోగా, గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న వరుస దాడులతో వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఇటీవల వెలుగుచూసిన ఓ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. పుట్టిన నాలుగు రోజులకే కవల పిల్లలను కోల్పోయిన ఓ తండ్రి పడుతున్న వేదన వర్ణనాతీతం.

చిన్నారుల బర్త్ సర్టిఫికేట్ తెచ్చేందుకు వెళ్లిన అతడు.. తిరిగి ఆశ్రయం పొందుతున్న శిబిరానికి వచ్చేసరికి కవలలతోపాటు భార్య కూడా ఇజ్రాయెల్ సైన్యం దాడుల్లో కన్నుమూయడం కంటతడి పెట్టిస్తోంది. ఇదొక్కటే కాదు.. సైనిక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులను చేతుల్లో పట్టుకొని తల్లిదండ్రులు మోసుకెళ్తున్న ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. తీవ్ర గాయా లతో వందలాది చిన్నారులు ఆస్పత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. మరోవైపు ఇజ్రాయెల్ సైన్యం దాడులతో గాజా నగరాలు నామరూపాలు లేకుండా పోయాయి. లక్షల మంది ఇప్పటికే నిరాశ్రయులయ్యారు. తాత్కాలిక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఔషధాలు, ఆహారం, మంచినీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. పారిశుధ్యంతో ఇతర వ్యవస్థలన్నీ కుప్పకూలిపోవడంతో అక్కడి వారిని వ్యాధుల భయం వెంటాడుతోంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారిపైనా ఇజ్రాయెల్ దాడులు జరుపుతుండడంతో సామాన్య పౌరుల మరణాలు అధికంగా ఉంటున్నాయి.

గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేయడం భీకర యుద్ధానికి దారితీసింది. ఆ ఘటనలో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చిన హమాస్ మిలిటెంట్లు.. మరో 250 మందిని బందీలుగా చేసుకున్నారు. వీరిలో 100 మందిని చర్చల క్రమంలో వదిలిపెట్టగా.. మరో 110 మంది అక్కడే ఉండిపోయినట్లు అంచనా. బందీలుగా ఉన్న వారిలో కొందరు ఇప్పటికే ప్రాణాలు కోల్పోయారు. ఇలా పది నెలలుగా వైమానిక, క్షిపణి దాడులతో గాజా దద్దరిల్లుతూనే ఉంది.

# ఒకే కుటుంబంలో ఐదుహత్యలు

## అక్రమసంబంధమే ఘాతుకానికి కారణం!

**భాగల్పూర్(బీహార్), ఆగస్టు 15:** ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్స్‌లో నివసిస్తున్న ఒక పోలీస్ కుటుంబంలో దారుణ హత్యలు బీహార్‌లోని భాగల్పూర్‌లో సంచలనం రేపాయి. కానిస్టేబుల్ పంకజ్ కుటుంబంలో ఆమె భార్య, ఇద్దరు పిల్లలు, అత్తతోపాటు చివరికు ఆతడు కూడా ఆత్మహత్యచేసుకుని చనిపోవడం ప్రకంపనలు రేకెత్తించింది. ప్రతిరోజు పాలుపోసే మిల్క్‌మాన్ వచ్చి తలుపులు తట్టినా ఎవ్వరూ స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన ఇరుగుపొరుగు క్వార్టర్ల నివాసితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు బలవంతంగా తెరిచిచూసేసరికి ఇంట్లో కానిస్టేబుల్ రీతు, ఆమె ఇద్దరు పిల్లలు, అత్త కూడా విగతజీవులై పడి ఉన్నారు. బయట వరండాలో నీతు భర్త పంకజ్ ఉచ్చుకు వేలాడుతూ కనిపించాడు. ఇంట్లో సోదాలుచేసిన పోలీసులకు పంకజ్ ఆత్మహత్యకు గల కారణా లను కూడా వివరిస్తూ లేఖరాసాడు.

కానిస్టేబుల్ నీతు అక్రమ సంబంధం కొనసాగిస్తోందని ఈ కారణంగానే ఇద్దరిమధ్య వివాదాలు నడుస్తు న్నట్లు వివరించాడు. అయితే ఈలేఖలో ఉన్న వాస్తవాలను నిర్ధారించాల్సి ఉందని తేలింది. ఈ హత్యోదంతంలో నీతుపాత్ర ఎంతవరకూఉంది. పంకజ్ ఈ హత్యలు మొత్తం చేశాడా అన్నది తేల్చాల్సి ఉంది. నీతు భర్తతో గొడవల కారణంగా తన అత్త, పిల్లలను హత్య చేసిందా? లేక భర్త పంకజ్ మొత్తం ఈ హత్యలు చేసి ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తామని పోలీసులు తెలిపారు. ఇంటికి పక్కనే ఉన్న క్వార్టర్లలో ఈ హత్యోదంతం ఎవ రికీ కనీసం అరుపులు కూడా వినిపించక పోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.

ఇంట్లోనే రక్తంతో ఉన్న ఒక కత్తిని కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. ఈ హత్యల్లో మూడో వ్యక్తి అంటే బయటి వ్యక్తుల ప్రమేయం ఉందా అన్నదానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డిఐజి ఆధ్వర్యంలో ఒక ఫోరెన్సిక్ టీమ్ ఆప్రాంతానికి వచ్చి దర్యాప్తుప్రారంభించింది. జాగిలాలను కూడా రప్పించారు. నీతు మొబైల్ ఫోన్ డేటానువిశ్లేషిస్తున్నారు.

# ఇజ్రాయెల్‌పై వెనక్కితగ్గితే దేవుడి ఆగ్రహం తప్పదు!

## సంచలనం కలిగించిన ఇరాన్ సుప్రీం లీడర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** తమ గడ్డపై హమాస్ రాజకీయ విభాగం చీఫ్ ఇస్మాయిల్ హనియేను హతమార్చిన ఇజ్రాయిల్‌పై దాడులు చేయకపోతే ఆ దేవుడుసైతం ఆగ్రహిస్తాడని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖొమైనా చేసిన వ్యాఖ్యలు ఇపుడు రెండుదేశాలమధ్య మరింత ఉద్రిక్తతలను రేకెత్తించేవిగా ఉన్నాయి. ఇజ్రాయిలీ ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలోనే హనియే హత్యజరిగిందని ఇరాన్ ఇప్పటికీ ఆరోపిస్తోంది. అయితే అందుకు మూల్యం చెల్లించుకోకపత్పదని, సమయం చూసి తప్పకుండా ఇజ్రాయిల్ మూల్యం చెల్లించుకుం



టుందని ఇరాన్ హెచ్చరికలుచేస్తూనే ఉంది. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, ఇజ్రాయిల్ వంటి దేశాలు 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరాన్‌ను తక్కువగా అంచ నావేస్తున్నాయని, ఇరాన్ సామర్ధ్యం చెప్పుకునే స్థితి ఇపుడు ఆసన్నం అయిందని ఖొమైనీ తమ దేశ ఆర్మీకి పిలుపునిచ్చారు. హనియే హత్యతర్వాత ఇరాన్ వెంటనే స్పందించకుండా వేచిచూసే ధోరణిలో ఉంది. ఇరాన్ విదేశాంగశాఖ ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదలచేస్తూ పాశ్చాత్యదేశాలు ద్వంద్వ వైఖరినిఅనుసరిస్తున్నాయని ఆరోపించారు. ఇక ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఖొమైనీ కఠినవైఖరితో ఏకీభవించారు. కొత్త అధ్యక్షుడు ఇప్పటివరకూ స్పందించకపోవడంపైనా కొంత అసంతృప్తితో ఉన్నారు.



# ఇక రైళ్లలో కొత్తరకం దుప్పట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 :** మరింత సౌకర్యవంతంగా ఉండేలా అత్యంత మృదువైన దుప్పట్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వేశాఖ నిర్ణయించింది. మరింత సౌకర్యవంతంగా ఉండేలా అత్యంత మృదువైన దుప్పట్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఎక్కువకాలం మన్నడంతో పాటు ప్రయాణికులు వీటిని కప్పుకొంటే మెరుగ్గా శ్వాస తీసుకునే వీలుంటుంది. భారత ప్రమాణాల సంస్థతో కలిసి విస్తృత పరిశోధన చేసి, ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్లతో సంప్రదించి వీటిని రూపొందించారు. ఆతిథ్య పరిశ్రమతో సమానంగా తాజా అనుభూతి కలిగేలా చూడడం ఈ ప్రయత్నం ఉద్దేశమని ఉత్తర రైల్వే తెలిపింది. రాంచీ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో వీటిని ప్రవేశపెట్టారు. ప్రయాణికుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత మిగిలిన రైళ్లకుకు అందుబాటులోకి తెస్తారు.

# రాజకీయాల్లోకి వస్తానని కలలో కూడా ఊహించలేదు..

## ఎంపి కంగనారనౌత్

**సిమ్లా, ఆగస్టు 15:** ప్రముఖ బాలివుడ్‌నటి కంగనా రనౌత్ పార్లమెంటు ఎన్నికల్లో లోక్‌సభ ఎంపిగా గెలుపొందిన సంగతి తెలిసిందే. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఆమె బిజెపి తరపున పోటీచేసి విజయం సాధించారు. మరోవైపు ఆమెప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో నటనకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈపుకార్లపై కంగన తొలిసారి స్పందించారు. తాను నటిగా కొనసాగాలా వద్దా అనేది సినీ ప్రేక్షకుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని కంగన తెలిపారు. రాజకీయాల్లోకి వస్తానని తాను కలలోకూడా ఊహించలేదని, కానీ ప్రజలు తనను గెలిపించి పార్లమెంటుకు పంపాన్నారు. తాను ఏ పార్టీనుంచి పోటీచేసాననే విషయం పక్కనపెడితే తాను ఎన్నికల్లో పోటీచేయాలనిమాత్రంప్రజలు బలంగా కోరుకున్నారని అన్నారు. తన కొత్తచిత్రం ఎమర్జెన్సీ విజయం సాధిస్తే తాను ఇండస్ట్రీలో కొనసాగుతానని కంగనా తెలిపారు. రాజకీయాల్లో తన అవసరం ఎక్కువగా ఉందని అనిపిస్తే రాజకీయాల్లో కొనసాగుతానని చెప్పారు.




# 14000 మంది చిన్నారులతో జాతీయ గీతాలాపన

## గిన్నిస్ కెక్కిన గ్రామీ విజేత !

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 :** గ్రామ అవార్డు విజేత రిక్కీ కేజ్ నిర్వహించిన జాతీయ గీతాలాపన గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది.తన గానంతో ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన భారతీయ సంగీత దర్శకుడు, గ్రామీ విజేత రిక్కీ కేజ్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అద్భుతమైన వీడియోను రూపొందించారు. ప్రముఖ సంగీతకారుల సహకారంతో మన జాతీయగీతాన్ని వైవిధ్యభరితంగా ఆలపించారు. బ్రిటిష్ ఆర్కెస్ట్రా 14 వేలమంది ఆదివాసీ చిన్నారులతో రూపొందిన ఈ గీతాలాపన.. గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించుకోవడం విశేషం.ఈ వీడియోను రిక్కీ కేజ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు.

పండిత్ హరిప్రసాద్ చౌరాసియా, రాకాశ్ చౌరాసియా, రాహుల్ శర్మ, అమన్, అయాన్ అలి బంగాశ్, జయంతి కుమరేశ్, షేక్ మహబూమ్, సలీషాబీ మహబూబ్ వంటి ప్రముఖ క్లాసికల్ మ్యూజిషియన్లు తమ వాయి ద్యాలతో జాతీయ గీతాన్ని ప్రత్యేకంగా పలికించారు .వీరితోబాటు యూకేలోని రాయల్ వాయిద్యాలతో జాతీయ గీతాన్ని ప్రత్యేకంగా పలికించారు. వీరితో పాటు యూకేలోని రాయన్ ఫిల్మ్‌హార్మోనిక్ ఆర్కెస్ట్రాకు చెందిన 100 మంది సభ్యుల బృందం కూడా ఈ గీతాలాపనలో పాల్గొంది. కలింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన 14 వేల మంది ఆదివాసీ చిన్నారులు భారతదేశ చిత్ర పటం ఆకృతిలో, భారత్ ఆంగ్ల, హిందీ అక్షరక్రమంలో నిల్చొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఈ సందర్భంగా రిక్కీ కేజ్ మాట్లాడుతూ.. చిన్న వయసులో నేను విన్న తొలి మ్యూజిక్ మన జాతీయగీతమే. అత్యుత్తమ శాస్త్రీయ సంగీత కారులను ఒక వేదికపైకి తీసుకొచ్చి ఇలా జాతీయగీతాన్ని ఆలపించడం చాలా అద్భుతంగా వుంది. అని ఆనందం వ్యక్తం చేశారు. వీఆర్ ఫిల్మ్‌మేకర్ సాయిరామ్ సాగిరాజు, కొంతమంది దెవలపర్లతో కలిసి రిక్కీ ఇలా వర్చువల్ రియాల్టీ వెర్షన్ ప్రాజెక్ట్ రూపొందించారు. ఆయన గతంలోనూ ఇలాంటి వైవిధ్యభరిత ప్రదర్శనలు ఇచ్చారు. 2023లో లండన్‌లోని అబే రోడ్ స్టూడియోస్ వద్ద అతి పెద్ద సింఫనీ ఆర్కెస్ట్రాతో జాతీయ గీతాన్నిఆలపించారు.

# ఒడిశాలో మహిళలకు 'సుభద్ర యోజన'

## పథకం కింద యేటా రూ. 50,000



**భువనేశ్వర్, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ మహిళలు, రైతులకు తీపికబురు అందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్‌లో గురువారం జాతీయ జెండాను ఎగరవేసిన తర్వాత మాఝీ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్ధ పోరాటం, సేవల ఫలితంగానే మనకు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. ఆపై స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. స్వతంత్రం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించడంతో పాలు సమున్నత త్యాగ ఫలితమే ఇవాళ మనం వాటి తాలూకూ ఫలాలను అనుభవిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని సుభద్ర యోజనను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

ఈ పథకం కింద మహిళలందరికీ యేటా రూ. 50,000 అందచేస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సెప్టెంబరు 17న ఈ ప్రథకాన్ని ప్రారంభిస్తారని మోహన్ చరణ్‌మాఝీ చెప్పారు. ఇక ఒడిశా రైతులకు వరి పంటకు దేశంలోనే అత్యధికంగా క్వింటాల్‌కు రూ. 3100 చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. రైతులు, మహిళల మేలు కోసం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా తీపికబురు అందిస్తున్నామని సిఎం మోహన్‌చరణ్ మాఝీ తెలిపారు.

# ఉచితాలకున్న సొమ్ములు పరిహారం చెల్లింపులకు లేవా?

## మహారాష్ట్ర సర్కారుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చే ఉచిత హామీలు పంచేందుకు సొమ్ములు ఉంటాయి. అయితే పరిహారం చెల్లించేందుకు మాత్రం డబ్బులు లేవా అంటూ మహారాష్ట్ర సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. మేం ఉత్తర్వులు ఇచ్చిన మూడు వారాల్లోపు బాధిత వ్యక్తికి పరిహారం మొత్తం చెల్లించకపోతే మహారాష్ట్రలో అమలుచేస్తున్న ఉచిత పథకాలన్నీ నిలిపివేసేలా ఉత్తర్వులు జారీచేస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. 60 ఏళ్లుగా బాధితుడికి డబ్బు చెల్లించపోవడంపై విస్మయం వ్యక్తంచేసింది. దేశ అత్యున్నత న్యాయస్థానంలోని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌ల బెంచ్ ఈ వ్యాఖ్యలుచేసింది. వివరాల్లోకి వెళితే రక్షణశాఖ అవసరాలకోసం పూణెకు చెందిన ఒక వ్యక్తిభూమిని సేకరించింది. డిఆర్‌డిఒకు అనుబంధంగా ఆర్మమెంట్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌కు కేటాయించింది. ఈ సేకరణ జరిగి అరవై ఏళ్లు కావచ్చింది. అయితే భూసేకరణ నిబంధనల మేరకు జరగలేదని బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఇప్పటికీ ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని చెప్పాడు. దీనిపై కోర్టును ఆశ్రయించగా వడ్డీతో కలిపి బాధితుడికిచెల్లించాలని కోర్టు గతంలోనే ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం స్పందించి బాధితుడికి 37.42కోట్ల పరిహారం ఆఫర్‌చేసింది. అయితే పరిహారం ఇవ్వడంలో జరిగిన జాప్యం ప్రస్తావిస్తూ తమకు రూ.317 కోట్లు ఇవ్వాలని బాధితుడు డిమాండ్‌చేసాడు. ఇక్కడే ప్రభుత్వ పరంగా ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యంచేయడంతో బాధితుడు మరోమారు సుప్రీంకోర్టు మెట్లెక్కాడు. తాజాగా ఈ పిటిషన్ విచారించిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం, బాధితుడికి వెంటనే పరిహారం చెల్లించకపోతే మహారాష్ట్రలో ఉచిత పథకాలు నిలిపివేయాలంటూ ఆదేశాలిస్తామని హెచ్చరిం చింది. దీనితోమహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన లాయర్‌మూడు వారాల గడువు కోరారు. ఈ గడువు మంజూరుచేస్తూ తర్వాత కూడా పరిహారం చెల్లించకపోతే తీవ్రనిర్ణయం వెల్లడిస్తామని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.

# దేశ విచ్ఛిన్నానికి కాషాయ కార్పొరేట్ శక్తుల కుట్రలు



గురువారం గాంధీభవన్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించి అనంతరం కార్య కర్తలనుద్దేశించి మాట్లాడుతున్న దృశ్యం

## ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రజారక్షకుడిగా నిలిచారు

### నెహ్రూ విజనరి దూరదృష్టిగల నేత

### గాంధీభవన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశవిచ్ఛిన్నం కోసం కాషాయ, కార్పొరేట్ శక్తులు కుట్రలు చేస్తున్నాయని లౌకిక విలువలతో ప్రజలు విశాలహృదయం ఉండాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించి అనంతరం పార్టీ కార్య కర్తలనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని, విదేశీయులతో పోరాటం చేయని వారు ఈ రోజు దేశాన్ని పాలిస్తున్నారని ఆవేదన చెందారు. రాహుల్ భారత్‌జోడో,న్యాయ్‌యాత్రతో దేశ ప్రజల హృద యాలలో నిలిచిపోయారని అన్నారు. అధికారంలోకి కాంగ్రెస్ రాకపోయినా ప్రజారక్షకుడిగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ అండగా ఉంటున్నారని మహేష్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీకి అండగా ఉండాలని సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ స్వప్నం సాకారం అయ్యేది కాదని ఆయన అన్నారు. పదేళ్లలో తెలంగాణలో రాజ్యాంగాన్ని మంటగలిపారని ఆవేదన చెందారు. అందుకే కాంగ్రెస్‌కు మళ్లీ పట్టం కట్టారని ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి యువకుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారని దళిత నాయకుడు భట్టివిక్రమార్కను డిప్యూటీ సిఎం చేశారని అన్నారు. రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ రైతులకు చేస్తానని చెప్పి ఆచరణలో పెట్టారని అన్నారు. పిసిసి తరుపన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నాని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పాలన ప్రారంభమైన పందరోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన వెళ్లి వేల కోట్ల రూపాయలు పెట్టుబడులతో తిరిగి వచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ త్వరలోనే కేంద్రం లో అధికారంలోకి వస్తుందని అప్పుడు ప్రతిపాదించిన ప్రజలకు చేరవేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తారని అన్నారు. ఎందరో మహనీయులు ప్రాణత్యాగం వల్ల దేశానికి స్వాతంత్ర్యం బ్రిటీష్‌వారు ఇచ్చారని మహేష్‌కుమార్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. నెహ్రూ విజనరి దూరదృష్టి కారణంగానే ఈ దేశం వ్యవసాయ,పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించిందని మిశ్రమ ఆర్థిక వ్యవస్థతతో జితేందర్‌లు పాల్గొ న్నారు. దీనికి ముందు మహాత్మాగాంధీ, నెహ్రూ చిత్రపటాలకు పలువురు స్వతంత్ర్యసమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో భారతమాతాకు జై అంటూ మహాత్మాగాంధీకి జై, చాచా నెహ్రూ అమర్‌హై ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమర్‌హై అంటూ నినాదాలు చేశారు.

దేశంలో బలమైన ఆర్థిక పునాదులు పడ్డాయని మహేష్ వివరించారు. స్వతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, మాజీ ఎంపి వి.హనుమంతరావు, కోదండరెడ్డి, కుమార్‌రావు, నిరంజన్, మెట్టు సాయికుమార్, సేవాదళ్ చైర్మన్

## బంగ్లాదేశ్‌లో హిందువుల దాడుల వెనుక పాకిస్తాన్, చైనా కుట్రలు

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్




బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువుల దాడుల ఘటన వెనుక పాకిస్తాన్, చైనా కుట్రలు ఉన్నాయని బిజెపి జాతీయ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా దేశ విభజనకు ప్రయత్నిస్తున్న అంతర్జాతీయ శక్తులు, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల కుట్రలను ఎండ గట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతు న్నాయని, అయితే ఆ ఘటనలపై రాహుల్‌గాంధీ కనీసం నోరు మెదక పోవడం, ఖండించకపోవడం బాధాకరం అన్నారు. భారతదేశాన్ని కులాల పేరుతో, మతం పేరుతో విడగొట్టాలని కొన్ని విదేశీ శక్తులతోపాటు, స్వదేశం లోని కాంగ్రెస్ వంటి కొన్ని రాజకీయా పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. మమత బెనర్జీ ప్రభుత్వం ఓట్ల కోసం రోహింగ్యాలకు ఆధార్‌కార్డులు, ఆశ్రయంతోపాటు సకల సదుపాయాలు కల్పిస్తూ దేశ సంపదను పంచిపెడు తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ దేశాలు, అరబ్బు దేశాలు భారత దేశాన్ని బలహీన పరచాలని చూస్తున్నాయన్నారు. విచ్ఛినకర శక్తులు సవాళ్లను ప్రతి భారతీయుడు కులాలు, మతాలకు అతీతంగా ఎదుర్కొవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

దేశంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల మాదిరిగా సమపాళ్లలో పాలన అందిస్తుందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలతో దేశాన్ని ఆత్మనిర్భర భారత్‌గా తీర్చిదిద్దేలా నరేంద్రమోడి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోడి పాలనలో 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయంతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నా రన్నారు. డిజిటల్ యుగంలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. చదువుకునే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందిస్తుం దన్నారు. భారత్ ఎప్పటికీ ప్రశాంతంగా ఉండరాదని, ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలంటూ జిన్నా ముస్లింలీగ్‌ని స్థాపించి దేశ విభజనకు కారణమ య్యాడన్నారు. కాంగ్రెస్‌తోపాటు కొన్ని అంతర్జాతీయ శక్తులు దక్షిణ భారత దేశం, ఉత్తరభారతదేశం అంటూ విభజన కుట్రలు చేస్తుందన్నారు. విచ్ఛి న్నకర శక్తుల సవాళ్లను ప్రతి భారతీయుడు కులాలు, మతాలకు అతీతంగా ఎదుర్కొ వడానికి సిద్ధం కావాలన్నారు.

## రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు బిజెపి ప్రయత్నం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త** :దేశంలో రాజ్యాంగాన్ని రూపు మాపేం దుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. న్యాయవ్యవస్థను సమీక్షి స్తామని ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొన్నారని, దాని ద్వారా న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్ మార్చాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫలితంగా రాజ్యాం గానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. బ్రిటిష్ వాళ్ల నుంచి పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వా మ్యాన్ని, సెక్యూలరిజాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మళ్లీ పోరా డాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోగొట్టుకున్న హక్కు లను సాధించుకోవడంతోపాటు కొత్త హక్కులు సాధించుకునేందుకు ఉద్య మించాలని డాక్టర్ నారాయణ పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి ప్రమాదం వస్తే ఏమవుతుందనే విషయాన్ని పొరుగున బంగ్లాదేశ్ చూశామని, ప్రజాస్వా మ్యాన్ని ప్రతిపక్షాలను లెక్క చేయకుండా ఏకపక్షంగా పరి పాలించిందన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో బీజేపీ పాత్ర లేదన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాల్గొన్నదని అనేకమంది పోరాటయోధులను కోల్పో యిందని నారాయణ తెలిపారు. ఇప్పుడు పోరాటానికి సంబంధంలేని వ్యక్తులకు సహజంగానే రాజ్యాంగస్పూర్తి ప్రాముఖ్యత తెలియదన్నారు.

### ఆబ్కారీ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్యదిన వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త** : తెలంగాణ ఆబ్కారీభవన్‌లో గురు వారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమ లాసన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం ఎక్సైజ్ పోలీ సుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్ర మంలో ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు, జాయింట్ కమిషనర్లు ఖురేషీ, కేబికే శాస్త్రి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ దాశరథ్‌తో పాటు అసిస్టెంట్ కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలం స్వతంత్ర భారతం

### ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది ప్రాణత్యాగం చేయడమే కారణమని.. వారి త్యాగాల మూలంగానే నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంక టేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా అభివృద్ధికి ఉన్నత విద్యా మండలి కృషి చేస్తుందని ఛైర్మన్ లింబాద్రి తెలి పారు. రాష్ట్రంలోని పలు ఉన్నత విద్యాలయాల్లోనూ 78వ స్వాతంత్ర్య దినో త్సవాలను నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఇన్‌చార్జ్ వీసీ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ ఆర్ట్స్ కాలేజీ దగ్గర జాతీయ జెండాను ఎగుర వేశారు. జేఎన్‌టీయూలో యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.

**టిజిపిఎస్‌సి కార్యాలయంలోనూ..**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కమిషన్ సభ్యులు అనిత రాజేంద్ర, పాల్వాయి రజని, అమీర్ ఉల్లాఖాన్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్‌తోపాటు సిబ్బంది స్వాతంత్ర్యదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణకు స్థానం దక్కడం గొప్ప విషయం

### అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశంలో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రా ల్లో తెలంగాణ అటవీ శాఖకు స్థానం దక్కడం గొప్ప విషయమని అటవీ శాఖ పీసీసీఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్ అన్నారు. గురువారం ఇక్కడి అరణ్య భవన్‌లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులు, ఉద్యోగుల సమక్షంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ దేశ విముక్తి కోసం ప్రాణాలు కోల్పోయిన వారందరినీ స్మరించు కోవడం, దేశంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ పాల్పంచుకోవడం సమర యోధుల త్యాగాలకు దక్కే నిజమైన గుర్తింపని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం తలపెట్టిన వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 20 కోట్ల మొక్కలను నాటడం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంగా అరణ్యభవన్‌లో పనిచేస్తూ మంచి ప్రతిభ కనబరచిన ఉద్యో గులకు ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, నగదు బహు మతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (కంపా) సువర్ణ, సిసిఎఫ్ (ఐటి) ప్రియాం వర్గీస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 273 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు పదోన్నతులు

**హైదరబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** నీటిపారుదలశాఖలో పనిచేస్తున్న 273 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ జి అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. మల్టిజోన్-1లో 151 మందికి పదోన్నతులు ఇవ్వగా మల్టిజోన్ -2లో 122 మందికి పదోన్నతులు కల్పించారు. బదిలీజరిగిన స్థానంలో వారు ఎఇఇలుగా బాధ్యతలుచేపట్టాల్సి ఉంటుందని ఇది పూర్తిగా తాత్కాలిక పద్దతిలో పదోన్న తుల ఇస్తున్నామని ఏదైనా కోర్టు ఇతర వ్యాజ్యాలు వుంటే ఈ పదోన్నతి రద్దు చేయబడుతుందని జి.అనిల్‌కుమార్ ఉత్తర్వలో పేర్కొన్నారు.

## గచ్చిబౌలిలో పోలీసులకు చిక్కిన డ్రగ్స్ ముఠా

### రూ. 4 కోట్ల విలువైన హెరాయిన్ స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 14, ప్రభాతవార్త:** మరో భారీ డ్రగ్స్ ముఠా పోలీసుల చేతికి చిక్కింది. సైబరాబాద్ ఎస్ఓటీ, టిజి నాబ్ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి డ్రగ్స్ ముఠాను వలపన్ని పట్టుకున్నారు. ఖరీదైన కార్లలో ఐటి కారిడార్‌కు వచ్చిన 4గురు డ్రగ్స్ సరఫరాదారులను, 4గురు కొనుగోలుదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి దాదాపు 4కోట్ల రూపాయల విలువైన 620 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని గచ్చిబౌలి టెలికాంనగర్‌లో డ్రగ్స్ విక్రయాలు కొనసాగుతున్నట్లు సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు, టిజి నాబ్ అధికారులు నిఘా పెట్టారు. కాగా రాజస్థాన్‌కు చెందిన నలుగురు డ్రగ్స్ వ్యాపారులు నిషేధిత హెరాయిన్‌తో టెలికాంనగర్‌కు వచ్చినట్లు గుర్తించిన పోలీసులు మూకుమ్మడి దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. డ్రగ్స్ వ్యాపారులతో పాటు మరో నలుగురు డ్రగ్స్ కొనుగోలుదారులు సైతం పోలీసుల చేతికి చిక్కారు. వీరి వద్ద నుంచి 4.30 కోట్ల రూపాయల విలువైన 620 గ్రాముల హెరాయిన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఉపయోగించిన హుందాయ్ క్రెటా, మహేంద్రా ఎక్స్‌యువి 500 కార్లను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు విచారిస్తున్నారు.

## ఉచిత చేపపిల్లల సరఫరాకు 84 టెండర్లు

**హైదరాబాద్, అగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాత బకాయిలు చెల్లించలేదని రెండు దఫాలుగా టెండర్లు వేయని కాంట్రాక్టర్లు, మూడో దఫాలో దాఖలు చేశారు. ఈ నేపధ్యంలో తాజాగా గడువు ముగిసిన నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 84 టెండర్లు దాఖలయ్యాయి. హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో చేప పిల్లల సరఫరాకు టెండర్ల పిలవగా, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో ఎవరూ బిడ్లు దాఖలు చేయ లేదు. దీంతో ఈ నాలుగు జిల్లాల్లో చేప పిల్లల పంపిణీ బ్యాధతలను పక్కనే ఉన్న జిల్లాలకు అప్పగించనుంది. కాగా ఈ 84 టెండర్లకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ల చేప పిల్లల విత్తనోత్పత్తి కేంద్రాలన మత్స్య శాఖ అధికారులు తనిఖీ చేసిన తదుపరి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న వాటిని ఖరారు చేయనున్నారు. ఈ నెలాఖరు వరకూ టెండర్లు, ఎల్-1 ఏజెన్సీల ఎంపిక, ఒప్పందాలను పూర్తి చేసి సెప్టెంబరులో చేప పిల్లల పంపిణీని పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల నీటి వనరుల్లో 86 కోట్ల చేప పిల్లలు, మరో 10 కోట్ల రొయ్య పిల్లలను వదలాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు గాను దాదాపు 114 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించింది.

## ఘట్‌కేసర్‌లో 8 తులాల బంగారం, వెండి చోరీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఇంటి తాళాలు ధ్వంసం చేసి బీరువాలోని 8 తులాల బంగార ం, వెండి అభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని సన్‌షైన్ అనెక్స్ విల్లా 50ఏ ఇంట్లో బుధవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఇంటి తలుపు తాళం, సెంట్రల్‌లాక్ గ్రిల్స్‌ను తొలగించి బీరువాలో విలువైన అభరణాలను అపహరించు కుపోయారని బాధితుడు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సన్‌షైన్ ఎనెక్స్‌లో ఉంటున్న రాజ్‌కుమార్ ఈనెల 14న మధ్యాహ్నం 2:30 గంటలకు ఇంటికి తాళం వేసి తన భార్య దీపన్‌విటకర్‌తో కలిసి పీర్జాదీగూడలోని తమ అద్దె ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం 9 గంటలకు వచ్చి చూడగా ఇంటి ప్రధాన తలుపు తాళం, గ్రిల్స్, సెంట్రల్‌లాక్ ధ్వంసం చేసి ఉండటంతో గదిలోకి వెళ్లగా బీరువాలోని వస్తువులను చిందరవందరగా పడేసి ఉన్నాయి. బీరువాలోని లాకర్‌లో దాచుకున్న బంగారు, వెండి అభరణాలు కనిపించకపోవడంతో వెంటనే ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. రెండు బంగారు నెక్లెసులు, స్టోన్‌గోల్డ్ నెక్లెస్, ఒక జత స్టోన్ చెవి రింగులు, స్టోన్ బంగారు బ్రాస్లెట్, స్టోన్ బంగారు ఉంగరం, నాలుగు బంగారు గాజులు, బంగారు బ్రాచ్, పెద్ద బంగారు నెక్లెస్‌సెట్, ఒ క జత చెవి రింగ్, బంగారు నాణెలు, 10 చిన్న చెవి రింగ్స్, పెద్ద వెండి పళ్లెం, వెండి నాణెం, స్మార్ట్ వాచ్‌లు దొంగలు ఎత్తుకెళ్లారని మొత్తం 8 తులాల బంగారు అభరణాలు చోరీ అయ్యాయని ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఘట్‌కేసర్ డీఐ జె.శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారని ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

## ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో ముగిసిన సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు

### తుది విడతలో 81,904 సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సె లింగ్‌లో భాగంగా మూడు విడతలో సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గురువారంతో గడువు ముగిసింది. ఈ నెల 17 వరకు విద్యార్థులు సీటు పొందిన కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేశారు. సోమవారు ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను తుది విడతలో కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గురువారంతో గడువు ముగిసింది.

## ఎస్‌బిఐలో స్వాతంత్ర్యదిన వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎస్‌బిఐలో స్వాతంత్ర్య దినోత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యా లయంలో గురువారం సిజిఎం రాజేశ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వైవిధ్య భరితమైన మన దేశంలో ఐక్యత, లక్ష్యం మన బలానికి మూల స్తంభాలన్నారు. దేశంలో భిన్న సంస్కృతులు, భాషలు, సంప్ర దాయాలకు నిలయమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం సామాజిక, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో విశేషమైన పురోగతిని సాధించిందని తెలిపారు. బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషించిన నేపధ్యంలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థలో ప్రపంచ శక్తిగా గుర్తించబడ్డాన్నారు.



అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్‌బిఐ ఈ ఆర్థిక పరివర్తనలో ముందంజలో ఉం దని పేర్కొ న్నారు. ఆర్థిక సేవలను అం దించడమే కా కుండా లక్షలాది మంది భారతీ యుల ఆర్థిక, సామాజిక అభి వృద్ధిలో బాధ్యతో కూడిన దేశ నిర్మాణానికి తమ నిబద్ధత తిరు గులేనిదని వెల్లడిం చారు. దేశ ప్రగతి ప్రయాణంలో నిరం తరం భాగ స్వా మిగా ఉ న్నందుకు గర్వి స్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, అవాస్ యోజన తదితర సామాజిక భద్రతా పథకాలకు చురుకుగా మద్దతు ఇచ్చామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బి 61,077 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసిందని చెప్పారు. ప్రస్తుతం 3.43 ట్రిలియన్ల లావాదేవీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రష్మి సిన్హా, జిఎం ప్రకాశ్ చంద్ర, రవికుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపఎన్నికలు వస్తే బిఆర్‌ఎస్‌కు పార్లమెంట్ ఫలితాలే

### రైతు రుణమాఫీ జీర్ణించుకోలేని బిఆర్‌ఎస్

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నాయకులు పదేళ్ల అధికా రంలో ఉండి అధికారం పోయాక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు, ఇప్పుడు ఉప ఎన్నికలు ఎందుకు ఉప ఎన్నికల అవసరం ఏమోచ్చింది ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే పార్లమెంట్‌లో ఏదైతే ఫలితాలు మీకు వచ్చాయో అదే వస్తాయని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మెదక్ సొంత జిల్లా అనుకుంటారు కదా ట్రబుల్ షూటర్ హరీష్‌రావు మెదక్ ఎంపి ఎందుకు గెలవలేదు మెదక్ పార్లమెంట్ స్థానంలో బిఆర్‌ఎస్ మూడో స్థానంకు పడిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో జనాలు మీకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు అని జగ్గారెడ్డి ఎకసెక్కాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాపాలన చేస్తుంది అని వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డిఅన్నారు. గడిచిన పదేండ్ల పాలనలో ప్రజలమధ్య కెసిఆర్ లేడు అందుకే జనాలు కేసిఆర్‌ను ఓడగొట్టి కాంగ్రెస్‌ను గెలిపించారు. మా సిఎం మంత్రులు ఎప్పటికి సెక్రటేరియట్‌లో అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొంటున్నారు బిఆర్‌ఎస్ పదేళ్ల పాలన లోపాలతో కూడినది అని ఆయన అన్నారు. రైతులకు రెండులక్షల రుణమాఫీ ఏక కాలంలో మాఫీ అయ్యింది.సాంకేతిక కారణాలతో కొంతమందికి జరగలేదు. ప్రతిపక్షాలు కన్ఫ్యూజ్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ జీర్ణించుకోవడంలేదు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళితే తప్పేంది. కెసిఆర్ రాష్ట్ర విభజనకోసం ఢిల్లీ వెళ్ళలేదా అని ఆయన ప్రశ్నించారు. మీది గల్లీ పార్టీ మాది ఢిల్లీ పార్టీ అని జాతీయ పార్టీని ప్రశ్నించవచ్చునా అని ఆయన బిఆర్‌ఎస్‌ను నిలదీశారు. కెసిఆర్ ఫామ్ హౌజ్ ప్రగతిభవన్ పాలన చేశారని దుయ్య బట్టారు. మేం ప్రజల మధ్య ఉండి పాలన చేస్తున్నామని మేం అన్ని హామిలు అమలు పరుస్తాం మాకు ఇంకా నాలుగేళ్ల నాలుగునెలల సమయం ఉందని ఆయన చెప్పారు.

## ఇది మీ ప్రభుత్వం.. ప్రజాప్రభుత్వం

### 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా జరి గాయి. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్స వాలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు హాజరు కాగా, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ స్వాగతం పలికారు. అనంతరం కె. కేశవరావు జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిపై ప్రసంగిం చారు. సమర యోధుల కుటుంబాలను సన్మా నించారు. ఉత్తమ సేవలు అందించిన పోలీసు, అధికారులకు సేవా పతకాలను అందించారు. వేడుకల్లో స్థానిక శాసన సభ్యుడు డా. మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. కె. కేశవరావు మాట్లా డుతూ స్వాతంత్ర్య సాధనలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన ఎందరో మహనీయులకు మొదటగా అంజలి ఘటించారు. జాతిపిత మహాత్మాగాంధీ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి ఎందరో మహనీయులను నేడు స్మరించుకోవడం మన విధి అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముం దుందని, ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దా నాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొ క్కటిగా అధికారంలోకి వచ్చిన వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తు న్నామ న్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌక ర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని, మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1.07 కోట్ల మంది మహి ళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని విని యోగిం చుకున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితి 5 లక్షల రూపా యల నుండి 10 లక్షల రూపా యలకు పెంచి అమలు చేస్తున్నామని, ఈ పథకం వల్ల మెదక్ జిల్లాలో 1672 మంది పేదలు చికిత్సలు పొందగలి గారని, అందుకు గాను ప్రభుత్వం 19.59 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.

మహాలక్ష్మీ పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 21 వేల 840 మంది వినియో దారులకు 2 లక్షల 10 వేల 162 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని, దీనికి గాను ప్రభుత్వం 5.99 కోట్ల సబ్సిడీ అందించింద న్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగ దారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని, మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 21 వేల 207 మంది వినియోగదారులకు జీరో బిల్లును జారీ చేయడం జరిగిందని, మొత్తం 1,21,207 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతుందని, ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం 19.62 కోట్ల సబ్సిడీ అందజేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర



జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, చిత్రంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

సృష్టించిందని, 2 లక్షల రూపాయల వరకు ఏక కాలంలో రుణమాఫీ చేయడంతో రాష్ట్రంలో రైతాంగం నేడు పండుగ జరుపుకుంటుందని, మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్త 74 వేల 342 మంది రైతన్నలకు 473.76 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింద న్నారు. జిల్లాలో మొత్తం 562 పాఠశాలలు ఎంపిక చేయగా అందుకు గాను 20.62 కోట్లకు గాను పనులు పూర్తి చేయడానికి అవసరమైన 75 శాతం నిధులు 15.28 కోట్లు విడుదల చేయడం జరిగిందని, పనులన్నీ దాదాపూ పూర్తయ్యాయని తెలిపారు.

విద్యార్థినీ విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, ఫైర్ ఇంజన్ ప్రదర్శన అలరించాయి. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మీడి యా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళలు, స్వాతంత్ర్య పోరాట యోధుల కుటుంబీకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రుణ విముక్తులైన రైతుల సంఖ్య 22,37,848

## కర్షకుల ఖాతాల్లో జమ చేసిన నిధులు: రూ.17,934 కోట్లు

## మొదటి విడత-రూ.6,098.93 కోట్లు-11,50,193 మంది

## రెండో విడత-రూ.6,190.01కోట్లు-6,40,823 మంది

## మూడో విడత-రూ.5,644.24 కోట్లు-4,46,832 మంది

## దేశ చరిత్రలోనే కొత్త రికార్డు- తెలంగాణ రైతుల రుణమాఫీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించిన ముఖ్యంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అంతకు నెల రోజుల ముందే ఈ పథకాన్ని అమలు చేసి చూపించారు. 32.50లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసేందుకు రూ.31వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిధులు కేటాయించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పింది.
జూలై 15వ తేదీన రుణమాఫీ జీవో జారీ చేసిన ప్రభుత్వం... మూడు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం మొదలు పెట్టింది. జూలై 18వ తేదీన మొదటి విడతగా లక్ష రూపాయల స్లాబ్ వరకు రుణమున్న రైతు కుటుంబాలన్నింటికీ ఏకకాలంలో రుణమాఫీ చేసింది. జూలై 30వ తేదీన అసెంబ్లీ వేదికగా రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అమలు చేసింది. ఒక లక్ష నుంచి రూ.1.50లక్షల వరకు రుణమున్న రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది.
ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి రాష్ట్రంలోని రైతులకు అసలైన స్వరాజ్యం వచ్చిందని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసినట్లు ప్రకటించారు.
కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారి. మూడో విడతలో రూ.1.50లక్షల నుంచి రూ.2లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ అవుతాయి.
ఆ రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. దీంతో రుణమాఫీలో కీలక ఘట్టం ముగియనుంది. రూ.2లక్షలకు మించి పంట రుణాలున్న రైతులకు చివరి విడతగా నిధులు కేటాయించనున్నట్లు రుణమాఫీ విధి విధానాల్లో ప్రభుత్వం ముందుగానే వెల్లడించింది.



గురువారం తన నివాసంలో నిర్వహించిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో పతాకావిష్కరణ చేసి వందనం చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి



# రాహుల్‌కు చివరి సీటు!

## వివాదాస్పదమైన ఎర్రకోట వేడుక!

## ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించలేదని కాంగ్రెస్ ఆరోపణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ఎర్రకోటలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో ఓ ఆసక్తికరమైన సన్నివేశం చోటు చేసుకుంది. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ వేడుకలకు హాజరయ్యారు. అధికారికంగా నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ప్రతిపక్ష నేత హాజరుకావడం దశాబ్దకాలం తర్వాత ఇదే తొలిసారి. ఇదిలా ఉండగా రాహుల్‌గాంధీ ఒలింపిక్ పతక విజేతలతో కలిసి కూర్చున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినాయి. అయితే ఈ వేడుకల్లో ప్రతిపక్ష నేతకు కేటాయించిన సీటుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రొటోకాల్ ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత, క్యాబినెట్ మంత్రులకు సమానంగా ముందు వరుసలో సీట్లు కేటాయిస్తారు. కానీ, రాహుల్‌గాంధీకి చివరి వరుసలో సీటు కేటాయించడంపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ప్రభుత్వం స్పందించింది. ఒలింపిక పతక విజేతలకు ముందు వరుసలో సీట్లు కేటాయించడంతో కాంగ్రెస్ ఎంపిలకు వెనుక వరుసలో సీట్లు కేటాయించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. అంతకుముందు రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. స్వేచ్ఛ అనేది పదం మాత్రమే కాదు. అది రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలతో ముడిపడిన అతిపెద్ద రక్షణ కవచం. భావవ్యక్తీకరణకు, నిజం మాట్లాడే సామర్థ్యానికి తోడ్పడుతుంది అని ఆయన పేర్కొన్నారు.

## నేడు ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేయనున్న ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్‌అలీఖాన్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామక అంశంపై రేవంత్ సర్కార్‌కు సుప్రీంకోర్టు నుంచి ఊరట లభించడంతో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సమక్షంలో ఆయన ఛాంబర్‌లో వారిద్దరు ప్రమాణ స్వీకారం చేస్తారని సమాచారం. ఎమ్మెల్సీ నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా కూడా స్టే విధించాలని పిటీషనర్లు కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీ నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం, ప్రభుత్వం విధి అని ధర్మాసనం స్పష్టం చేసింది. కాగా, తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పైవ్యాఖ్యలు చేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం, గవర్నర్ ఎలాంటి చర్యలు తీసుకున్నా, సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. అనంతరం పిటీషన్‌పై విచారణను నాలుగు వారాలు వాయిదా వేసింది. కాగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ పేర్లను రాష్ట్ర కేబినెట్ ఇటీవలే మరోసారి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే, ఇప్పుడు వారి నియామకానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వారిద్దరు శుక్రవారం ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి

## ప్రధాని మోడీతో భేటీ అయ్యే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం ఉదయం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సైతం ఢిల్లీకి వెళ్తనున్నారు. ఢిల్లీలో శుక్రవారం ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం ఉంటుందో ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులకు తెలియజేస్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీని మర్యాదపూర్వకంగా కలిసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లయితే పెట్టుబడుల కోసం అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన, అక్కడ వివిధ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు తదితర అంశాలను ప్రధానికి వివరిస్తారు.
అలాగే రాష్ట్రానికి చెందిన పెండింగ్ అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. అనంతరం పార్టీ అధిష్ఠానంతో భేటీ అవనున్నారు. ఈ భేటీలో రాష్ట్ర నూతన పీసీసీ చీఫ్ ఎన్నిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ, మంత్రి వర్గ విస్తరణపై పార్టీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలతో చర్చిస్తారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ కోసం సోనియాగాంధీని, వరంగల్ రైతు కృతజ్ఞత సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. ఢిల్లీలో కార్యక్రమాలు పూర్తయిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం రాత్రి లేదా శనివారం ఉదయం హైదరాబాద్‌కు రానున్నారని సమాచారం. ఢిల్లీ వెళ్లిన తర్వాత అక్కడి పరిస్థితులను బట్టి ఇంకా అక్కడే రెండు, మూడు రోజులు ఉండే అవకాశం లేకపోలేదు. రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి అభిషేక్ సింఘ్వీని నామినేషన్ కార్యక్రమం ఉండటం 21వ తేదీలోపు నామినేషన్ వేయాల్సి ఉంది, అయితే సిఎంతో సంప్రదించిన తర్వాత సింఘ్వీ నామినేసన్ దాఖలు చేసే తేదీపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

# 'అన్న' క్యాంటీన్లు ఆరంభం

## గుడివాడలో ఏర్పాటు చేసిన క్యాంటిన్‌ను ప్రారంభించిన సిఎం దంపతులు

## గుడివాడకు టిడిపి రుణపడి ఉంటుందన్న ఎపి సిఎం చంద్రబాబు

**గుడివాడ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పేదరికం లేని సమాజాన్ని నిర్మిండమే ఎన్టీఆర్ లక్ష్యమని, ఆయన స్ఫూర్తితో అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ద్వారా మధ్యహ్నం 12.30గంటలకు చంద్రబాబు దంపతులు గుడివాడకు వచ్చారు. వారికి పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గుడివాడ మునిసిపల్ పార్కులో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరిలు ప్రారంభించారు. క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, తదితరుల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం స్వయంగా ముఖ్యమంత్రి దంపతులు భోజనాన్ని వడ్డించారు. ఆపై చంద్రబాబు దంపతులు సైతం టోకెన్ తీసుకుని అక్కడే భోజనం చేశారు. భోజనం చేస్తున్న సమయంలో చంద్రబాబు ప్రజలతో కాసేపు ముచ్చటించారు.
ఈ అన్న క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు రూ.5లకే ఆహారాన్ని అందిస్తామని చెప్పారు. పేదలకు కడుపు నిండా అన్నం పెడితే అదే మానసిక సంతోషాన్ని కలిగిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గుడివాడకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. గుడివాడలో మొత్తం మూడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గమని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుట్టారు. అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎంతో మంది ఆకలి తీర్చిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అమె గోదావరి దాటి వచ్చిన వాళ్లకు అన్నం పెట్టేవారు.



గురువారం గుడివాడలో అన్న క్యాంటిన్ ప్రారంభించి భోజనం చేస్తున్న ఎపి సిఎం చంద్రబాబు దంపతులు

2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ హయంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ముఖ్య మంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లకు గాను మొదటి విడతలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ నాటికి పూర్తిస్థాయిలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పేదరికం లేని సమాజం కావాలన్నదే ఎన్టీఆర్ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. టిడిపి ప్రభుత్వం హయంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసింది. క్యాంటీన్లలో అందించే ఆహారం సోమవారం నుండి శనివారం వరకు రోజూ ఉదయం అల్పాహారం కింద ఇడ్లీ-చట్నీ, సాంబరు అందిస్తారు. సోమవారం, గురువారం ఇడ్లీతో పాటు పూరీ కుర్మా, మంగళవారం, శుక్రవారం ఉప్మా-చట్నీ, బుధవారం, శనివారం పొంగల్-చట్నీ అందుబాటులో ఉంటాయిన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు రోజూ మధ్యాహ్నం, రాత్రి అన్నంతోపాటు కూర, పప్పు-సాంబారు, పెరుగు పచ్చడి అందిస్తారు.

# అగ్ని క్షిపణి పితామహుడు అగర్వాల్ ఇక లేరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** శత్రుదేశాలకు ముచ్చెమటలు పట్టిస్తున్న 'అగ్ని' క్షిపణి పితామహుడు(అగ్ని మ్యాన్) డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ తుదిశ్వాస విడిచారు. అనారోగ్య సమస్యలతో ఆయన గురువారం రాత్రి హైదరాబద్‌లో కన్ను మూశారు. ఆయన వయస్సు 84 సంవత్సరాలు. అగ్ని క్షిపణులకు సంబంధించి మొదటి ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా ఆయన వ్యవహరించారు. భారత దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అగర్వాల్ ఐఐటి



మద్రాస్, బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో చదువుకున్నారు. దేశానికి ఆయన చేసిన సేవలకుగాను 1990లో పద్మశ్రీ, 2000లో పద్మభూషణ్ పురస్కారాలతో భారత ప్రభుత్వం సత్కరించింది. 2004లో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అగర్వాల్ అందుకున్నారు.
లాంగ్ రేంజ్ క్షిపణుల అభివృద్ధిలో అగర్వాల్ పేరుగాంచారు. ప్రఖ్యాత ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. డిఆర్‌డివోతో అగర్వాల్‌కు దశాబ్దాల అనుబంధం ఉంది. 1983లో ప్రారంభమైన అగ్ని క్షిపణి కార్యక్రమానికి అగర్వాల్ నాయకత్వం వహించారు. అగర్వాల్ మృతి పట్ల డిఆర్‌డీవో శాస్త్రవేత్తలు సంతాపం ప్రకటించారు. రెండు దశాబ్దాలకు పైగా అగ్ని క్షిపణి ప్రోగ్రామ్‌కు సారథ్యం వహించిన ఘనత ఆయనదేనని, ఒక మేధావిని కోల్పోయామని వారు పేర్కొన్నారు. డిఆర్డీవో ఒక లెజెండ్‌ను కోల్పోయిందని ఆ సంస్థ మాజీ చీఫ్ క్షిపణి శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రపంచాన్ని వణికిస్తున్న మరో మహమ్మారి

## ఎంపాక్స్‌తో ఆఫ్రికా ఖండం బెంబేలు

## హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించిన డబ్ల్యుహెచ్ఓ

**జెనీవా, ఆగస్టు 15:** ప్రపంచాన్ని మరో మహమ్మారి కబళించేందుకు సిద్ధం అవుతోంది. ఆఫ్రికా ఖండంలో మొదలైన ఈ వైరస్ ఇపుడు యూరోప్ ఆసియా దేశాలకు కూడా పాకినట్లు చెపుతున్నారు. మధ్య, తూర్పు ఆఫ్రికాదేశాల్లోనే ఈ వైరస్ మొదలయింది. కాంగోలో మరిన్ని కేసులు బయటపడ్డాయి. మరో డజనుకుపైగా దేశాల్లో ఈవైరస్ వ్యాప్తిచెందుతుండటంతో ప్రపంచ ఆరోగ్యసంస్థ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఇంచుమించు 500కిపైగా మరణాలు సంభవించినట్లు తేలింది. అంతర్జాతీయంగా సమిష్టి కృషితో ఈవైరస్‌నిర్మూలన అత్యవసరమని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్‌టెడ్రోస్ అథనామ్ గాబ్రియేల్ అన్నారు. ఈ ఏడాది 13 దేశాల్లో ఈ వైరస్‌ను గుర్తించారని, అన్ని కేసుల్లో 96శాతం కేసులు కాంగోలోనే మృతిచెందినట్లు తేలింది. గత ఏడాదికంటే కేసులు 160శాతంపెరిగాయి. మరణాలు కూడా 19శాతం పెరిగినట్లు తేలింది. ఇప్పటివరకూ 14వేల కేసులు నమోదు అయితే 524 మంది చనిపోయినట్లు డబ్ల్యుహెచ్ఓ ప్రకటించింది. ఎంపాక్స్‌లోని కొత్త వైరస్ రకం మరణాలరేటును 3-4శాతంపెంచుతున్నదని ఆఫ్రికా అంటువ్యాధుల నిరోధక సంస్థ నిపుణుడు సలీమ్ అబ్దుల్‌కరీమ్ పేర్కొన్నారు. 2022లోనే డబ్ల్యుహెచ్ ఎంపాక్స్ గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ కిందకు తెచ్చింది. సుమారు 70కిపైగా దేశాల్లో ఈ వైరస్ విస్తరించిందని కూడాప్రకటించింది. స్వలింగ సంపర్కులు, నపుంసకుల్లోనేఈ వైరస్ ఎక్కువ వ్యాప్తిచెందుతోంది. ఒకటిశాతం కేసుల్లో మరణాలు ఉన్నట్లు రెండేళ్లక్రితమే గుర్తించింది.
15 ఏళ్లవయసు వారిలోనేఈ వైరస్ ఎక్కువ ఉంది. అంతేకాకుండా మరణాల్లోకూడా 85శాతం చిన్నారుల్లోనే ఉన్నట్లు తేలింది. నాలుగు తూర్పు ఆఫ్రికాదేశాలు బురుండి, కెన్యా, రువాండా, ఉగాండాల్లో కూడా ఈవైరస్ ఉధృతంగా విస్తరిస్తున్నట్లు డబ్ల్యుహెచ్ఓ హెచ్చరించింది. దక్షిణాఫ్రికాలోని ఐవరీ కోస్ట్‌లో కూడా అక్కడక్కడా ఎంపాక్స్ కేసులు వచ్చాయి. ముందు శరీరంపై దద్దుర్లు వచ్చి జ్వరం వస్తుందని, గొంతుబొంగురుపోయి, విపరీతమైన తలనొప్పి, కండరాల నొప్పులు, వెన్నునొప్పి ఉంటుందని, పలు చోట్ల ఉన్న కణుపుల్లో వాపు కనిపిస్తుందని డబ్ల్యుహెచ్ఓ సూచించింది. కొందరికి పాదాలు, చేతులు, మరికొందరికి ముఖం, నోరు, గొంతు, ఇతర వృషణభ ఆగాల్లో కూడా కనిపిస్తుందని సూచించింది. చిన్నపిల్లలు, గర్భిణీలకు వెంటనే సోకే ప్రమాదం ఉంది. వైరస్ ఉన్న వ్యక్తులతో లైంగిక కలయిక జరిగితే వారికి కూడా సోకుతుంది. ఒకదశలో ఈ వైరస్ వల్ల హెర్పిస్ ఇన్ఫెక్షన్‌గా మారే ప్రమాదం ఉంది. చిన్నారుల్లో అయితే ఈవైరస్ చికెన్‌ఫాక్స్ తరహాలో మారుతుంది.
ఈ వ్యాధి నిర్ధారణకు ముందు పిసిఆర్ పరీక్ష ఒక్కటే మార్గమని ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచించింది. వైరస్ సోకిన నాలుగురోజులకే వ్యాక్సిన్ అందాల్సి ఉంటుంది. హెల్త్‌వర్కర్లు చైతన్యం పెంచాల్సి ఉంటుంది. ఎక్కువగా స్వలింగ సంపర్కులు, విచ్చలవిడి శృంగారంచేసేవారు, సెక్స్‌వర్కర్లలో కూడా ఈ వ్యాధి ప్రభలే అవకాశం ఎక్కువ ఉంటుంది. ప్రస్తుతం స్మాల్‌పాక్స్‌కు వినియోగించే టకోవిరిమాట్ ఔషధం వినియోగిస్తున్నారు. ప్రస్తుతం హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించడంతో జపాన్, అమెరికా, ఇతర అభివృద్ధిచెందిన దేశాలు ఔషధాలు అందించేందుకు ముందుకువస్తున్నాయి. గ్లోబల్ అత్యవసర ఆరోగ్యస్థితి కావడంతో అభివృద్ధిచెందిన దేశాలు ఔషధాలను వెనుకబడిన చిన్నదేశాలకు సరఫరాచేయాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచిస్తోంది.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలి

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## నల్లగొండనజిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

## వేడుకల్లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని, స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ పంచాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పోలీస్ పరియడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దిన వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి పాల్గొన్నారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆవిష్కరించి, వందనాన్ని స్వీకరించి, జాతీయ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. తదుపరి పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన ఓపెన్ టాప్ వాహనంలో జిల్లా కలెక్టర్, ఎస్‌పీలతో కలిసి సంప్రదాయ సిద్ధ పోలీస్ కవాతు స్వీకరించారు.
తదుపరి మంత్రి మాట్లాడుతూ.. ప్రియమైన జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమకారులకు, జిల్లా న్యాయ మూర్తులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయయులకు, కర్షిక, కార్మిక విద్యార్థులకు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంలో తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలో మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పథకాలను పేదలకు అందించామని జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్‌టీసీ బస్సులలో 1.29 కోట్ల మంది మహిళలు ఇప్పటి వరకు ప్రయాణించారని, వీరికి రూ.66.84 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం చెల్లించినదని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యంను అందించుటకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకి పెంచటం జరిగిందని, జిల్లాలో ఈ పథకం ద్వారా 19096 మంది చికిత్స పొందరాని తెలిపారు. పేదోళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చుటకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో 4.5 లక్షల ఇల్లులు నిర్మించుటకు ఇంటికి రూ.5లక్షల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, హుజుర్‌నగర్ ఆదర్శ కాలనీలో 2160 ఇండ్ల పున్నరుద్ధరణ పనులు 74.80కోట్లతో జరుగుతున్నాయని, అలాగే గ్యాస్ సిలిండర్‌ని రూ.500 అందిస్తున్నామని, ఇప్పటివరకు జిల్లాలో 1.48 లక్షల మంది లబ్ధిదారులకు రూ.7కోట్ల సబ్సిడీతో 2.37 లక్షల గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగిందని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ని ఉచితంగా అందజేయటం జరిగిందని, జిల్లాలో 1.75 లక్షల కుటుంబాలకు రూ.28.5కోట్లతో ఉచిత విద్యుత్‌ని అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.





గురువారం స్వాతంత్ర్య దిన వేడుకలలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని, జిల్లా ప్రజల జీవితాలలో వెలుగు నింపటమే నా లక్ష్యం అన్ని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులైన సూర్యాపేట నివాసి అంజయ్య, గరిడేపల్లి నివాసి పుల్లారెడ్డి, సూర్యాపేట నివాసి జానకి రాములకు సన్మానం చేశారు. తదుపరి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులతో ఫోటోలు దిగి ప్రోత్సాహించారు. రూ.52.44 కోట్ల చెక్కుని స్వయం సహాయక సంఘాల వారికి, రూ.35.36 కోట్ల చెక్కును మెప్మా వారికి మంత్రి అందజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నీగేశ్వరరావు, ఆర్‌డిఓ వేణు మాధవ్, జడ్పీ సీఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహ రావు, డిటిడిఓ శంకర్, డిఈఓ అశోక్, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొడక్షన్ నం.58 షూటింగ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ అనిల్ రావిపూడి, ప్రెస్టీజియస్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లను కంప్లీట్ చేయడానికి సిద్ధంగా వున్నారు. సంక్రాంతి రేసులో ఉన్న ఎస్వీసీ ప్రొడక్షన్ నం.58 పొల్లాచ్చిలో షూటింగ్ జరుపుకుంటోంది. విక్టరీ వెంకటేష్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ ఎక్స్- కాప్‌గా ప్రెజెంట్ చేస్తూ మేకర్స్ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. వెంకటేష్, అనిల్ రావిపూడిసెట్‌లో సరదాగా గడిపిన సమయాన్ని వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఈ నెల రోజులు షెడ్యూల్ మొత్తం టాకీ పార్ట్స్, సాంగ్స్ షూటింగ్‌పై టీమ్



ఫోకస్ పెట్టింది. హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్‌లెంట్ వైఫ్. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్‌ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పనిచేస్తున్నారు. ఇన్-ఫార్మ్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్.కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్. వి. వెంకటేష్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వరరాజేష్, ఉపేంద్రలిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మిసాయి, సాయిశ్రీనివాస్, ఆనంద్‌రాజ్, చైతన్యజొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదాప్‌కాబ్రా, చిట్టి. సాంకేతికి సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ : ఎఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో -రైటర్స్: ఎస్.కృష్ణ, జి.

# 'థ్రిల్లింగ్ ఇన్‌స్పైర్ ఛాలెంజ్' ఈవెంట్

టాలెంట్ ఎవరి సొత్తూ కాదు..అవకాశం వదలొద్దు.. సోషల్ మీడియానే మీ హద్దు! థ్రిల్ సిటీ సోషల్ మీడియా, ఇన్‌స్పైర్ ఛాలెంజ్, కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో మాస్‌కా దాస్ విశ్వక్ సేన్. సృజనాత్మకతను చాటండి, లక్షల ప్రైజ్ మనీ గెలవండి.. హైదరాబాద్‌కు తలమానికంగా భాసిల్లుతున్న 'థ్రిల్ సిటీ-అమ్యూజ్మెంట్ థీమ్ పార్క్' సోషల్ మీడియా



మీడియా ఇన్ఫ్లు ప్రభావశీలుర సృజనాత్మకతకు సవాలు విసిరింది. అసాధారణమైన, అద్భుతమైన అనేక విశేషాల సమాహారంగా ఇంటిల్లిపాదినీ అలరిసునతన్న 'థ్రిల్ సిటీ- థీమ్ పార్క్'లోని ఫన్ గేమ్స్, అడ్వెంచర్ గేమ్స్, హార్రర్ మేజ్, 12డి థియేటర్ లాంటి వందలాది యాక్టివిటీస్'ని బేస్ చేసుకుని షూట్ చేసిన వీడియో రీల్‌ను చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోల నుంచి అత్యుత్తమమైన వీడియో రీల్స్ మూడింటిని ఎంపిక చేసి, తలా లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు బహుమతులను అందించే బృహత్ కార్యక్రమానికి తెర తీసింది. యంగ్ టాలెంట్‌ను కూడా యంకరేజ్ చేసే 'థ్రిల్లింగ్ ఇన్ఫ్లేన్సర్ ఛాలెంజ్' ఈవెంట్ కర్టెన్ రైజర్ వేడుకకు ముఖ్య అతిథిగా టాలీవుడ్ యువ సంచలనం విశ్వక్సేన్ విచ్చేశారు. ఈ రోజున సోషల్ మీడియాపై ఆధారపడని వ్యవస్థ, వ్యాపార రంగమంటూ ఏదీ లేదని, టాలెంట్ ఎవరి సొత్తూ కాదని, క్రియేటివిటీ కలిగిన ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియా పట్టం కడుతుందని ఈ సందర్భంగా విశ్వక్సేన్ పేర్కొన్నారు. ఇందులోకి కొత్తగా ప్రవేశించేవాళ్లు కూడా ఇందులో బ్రహ్మాండంగా రాణించవచ్చని ఆయన అన్నారు. థ్రిల్ సిటీ సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్ ఛాలెంట్ ఈవెంట్‌కి కో-ఆర్డిరేటర్‌గా వ్యవహరిస్తున్న బందూక్ లక్ష్మణ్ మాట్లాడుతూ, మూడు విభాగాల్లో ముగ్గురు విజేతలను ఎంపిక చేసి, ప్రముఖ దర్శకుల సమక్షంలో జరిగే వేడుకలో లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో థ్రిల్ సిటీ టీమ్ ఫీయాక్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ స్వీకర్‌తో పాటు హైదరాబాద్‌వ్యాప్త సోషల్

# 'శంకర్ దాదా ఎంబిబిఎస్' రీ రిలీజ్



టాలీవుడ్ ప్రేక్షకులు, మూవీ లవర్స్ ఒకటిగా ఎదురు చూస్తున్న రీ రిలీజ్‌ల్లో శంకర్ దాదా ఎంబిబిఎస్ సినిమా కూడా ఒకటి. మెగా స్టార్ చిరంజీవి నటించిన ఈ సినిమా కామెడీ అండ్ ఎమో షనల్ చిత్రంగా 2004లో ఆడియన్స్ ముందుకు వచ్చి సూపర్ హిట్ సాధించింది. బాలీవుడ్ మూవీ మున్నా భాయ్ ఎంబిబిఎస్‌కి ఇది రీమేక్‌గా వచ్చిన ఈ సినిమాని జయంత్ పరాంజీ డైరెక్ట్ చేశాడు. సోనాలి బింద్రే హీరోయిన్‌గానటించింది. శంకర్ దాదాగా చిరంజీవి, ఎటిఎంగా శ్రీకాంత్ చేసిన సిందడి అంతా ఇంతా కాదు. ఈ సినిమాలో చిరంజీవి ఇంగ్లీష్ పదాలతో తెలుగు సమేతులు చెబుతుంటూ థియేటర్స్‌లో ఆడియన్స్ అంతా కడుపుబ్బా నవ్వుకున్నారు. అలాగే లైఫ్ జర్నీలో మనిషి ఎదుర్కొనే అనేక ఎమోషన్స్‌ని అందరి మనసుకి హత్తుకునేలా చూపించారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న శంకర్ దాదా ఎంబిబిఎస్ థియేటర్స్‌లో రీ రిలీజ్ కానుంది. భారీగా అత్యంత ఎక్కువ థియేటర్స్‌లో విడుదల చేయడానికి డిస్ట్రిబ్యూటర్స్ ప్లాన్ చేస్తున్నారు. జె.ఆర్.కె పిక్చర్స్ ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొని వస్తోంది.

# 'అభినవ్' ట్రైలర్ విడుదల

శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న బాలలు చిత్రం 'అభినవ్'. భీమనగాని సుధాకర్ గౌడ్ నిర్మాత, దర్శకునిగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, నిర్మాత దామోదర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ విడుదల చేశారు.

గ్రామీణ ప్రాంతాలలోని హరిజన, గిరిజన విద్యార్థులను సత్య అనే గంజాయి మాఫియా డాన్ విద్యార్థులతో గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటాడు. బంటి అనే గిరిజన బాలుడు స్మగ్లర్ చేతిలో పావుగా మారి గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటాడు. భారతి అనే అభ్యుదయ ఉపాధ్యాయురాలి ద్వారా ప్రేరణ పొందిన అభినవ్, రోహన్ అక్షర, ఇతర బాలబాలికలు ఎన్‌సీసీ, ఆర్మీ శిక్షణ పొందుతుంటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లిన గిరిజన విద్యార్థుల స్థితిగతులను గమనించిన డ్రగ్ మాఫియాను అంతం చేయడానికి ఆర్మీ తరహా శిక్షణ తీసుకుని గంజాయి మాఫియా డాన్ సత్య ద్వారా బందింపబడ్డ బాలకార్మికులు విముక్తి చేసి స్మగ్లర్‌గా మారిన బంటిని సత్యతమ్ముడైన విష్ణు, సామాజిక సంఘ సంస్కర్త విజయలక్ష్మి బంటిని మారుస్తారు. నిజం తెలుసుకున్న బంటి తన జీవితాన్ని నాశనం చేసిన సత్యను కాల్చి చంపుతాడు. ఈ చిత్రం యొక్క ప్రధాన ఉద్దేశం



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడం, గంజాయి మాఫియా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు బలి కాకుండా, విద్యార్థిదశ నుండే ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లలో శిక్షణ పొంది దేశ రక్షణలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలనేది ఈ చిత్రం కథ, ప్రధాన ఉద్దేశ్యం. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో సమ్మెట గాంధీ, మాఫియా డాన్‌గా సత్య ఎర్ర, ప్రధాన బాలనటులు మాస్టర్‌గగన్, గీతాగోవింద్, అభినవ్, చరణ్, బేబీ, అక్షర, కెమెరా, సామరల భాస్కర్, సంగీతం - వందే మాతరం శ్రీనివాస్, ఎడిటర్- నందమూరి హరి, ఈ చిత్రాన్ని సారధి స్టూడియో యొక్క సహకారంతో పూర్తి చేయడం జరిగింది.




# ప్రొడక్షన్ నం8 గ్రాండ్ లాంచ్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ 13వ మూవీ విఎస్13, ఎస్ఎల్‌వి సినిమా బ్యానర్ ప్రొడక్షన్ నం8గా ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు. విశ్వక్‌ని ఫెరోషియస్‌గా ప్రజెంట్ చేసిన ప్రి లుక్ పోస్టర్ ద్వారా ఈ మూవీని ఇటీవల అనౌన్స్ చేశారు. డెబ్యూ టెంట్



శ్రీధర్‌గంటా రచన, దర్శకత్వం వహిస్తున్న విఎస్13లో విశ్వక్‌సేన్ హానెస్ట్ ఐపిఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. విలేజ్‌బ్యాక్‌డ్రాప్‌లో సాగేయూనిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుంది. చిత్ర యూనిట్ పాటు మరికొందరు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. నిర్మాతలు నాగవంశి ఈ సాహు గారపాటి స్క్రిప్ట్‌ని మేకర్స్ అందజేశారు. ముహూర్తం షాట్‌కు దర్శకుడు వశిష్ట క్లాప్ ఇచ్చారు. శ్రీకాంతనఓదెల కెమెరా స్విచాన్

# 'జీరో' గ్లింప్స్ లాంచ్

వెర్సటైల్ యాక్టర్ శివాజీ రాజా తనయుడు విజయ్ రాజా హీరోగా లక్ష్మీ నారాయణ.సి దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామా రూపొందుతోంది. పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతున్న ఈ సినిమాని సాయి విలా సినిమాస్ బ్యానర్‌పై ఆర్.లక్ష్మణ్‌రావు, ఆర్.శ్రీను గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి 'జీరో' అనే ఇంట్రస్టింగ్ టైటిల్ ఖరారు చేసిన మేకర్స్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ప్రముఖ నటుడు. రచయిత తనికెళ్ల భరణి ఈ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. గ్లింప్స్ ఈవెంట్‌లో యాక్టర్ తనికెళ్లభరణి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో శివాజీ రాజా ఆత్మబంధువు లాంటి వ్యక్తి. తనతో ఎన్నో యేళ్ల అనుబంధం వుంది. 'జీరో' గ్లింప్స్ చూశాను. చాలాబావుంది. సినిమాహీరోకి కావాల్సిన కసి విజయ్ రాజాలో కనిపించింది. మంచి కంటెంట్ వున్న సినిమా ఇది. డైరెక్టర్ చాలా ఎమోషనల్ తీశారు. నిర్మాతలు చాలా పాషన్‌తో ఈ సినిమా నిర్మించారు. వారికి తప్పకుండా అందరి ఆశీస్సులు ఉంటాయి. శివాజీ రాజాని ఎలా ఆదరించారో, నన్ను ఎలా గౌరవించారో.. విజయ్‌రాజాని కూడా అలానే ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. తండ్రిలానేమంచి పేరు సంపాదించుకోవాలని ఆశిస్తున్నాను. ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. యాక్టర్ శివాజీ రాజా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. భరణి అన్నయ్యతో నాకు ఎంతో అనుబంధం వుంది. ఆయనకి డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా వుంది.ఈ సందర్భంగా వారికి అభినందనలు. 'జీరో' గ్లింప్స్ నాకు చాలా నచ్చింది. ఈ సినిమా నిర్మాతలకు సినిమా అంటే చాలా ఫ్యాషన్. డైరెక్టర్‌గా అద్భుతంగా సినిమాని తీశారు. సాయి కార్తీక్ చాలా మంచి పాటలు ఇచ్చారు. సినిమా చాలా బావొచ్చింది. ప్రేక్షకులందరూ మా అబ్బాయిని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. థాంక్‌యూఅన్నారు. హీరో విజయ్ రాజా మాట్లాడుతూ.. ఈ ఈవెంట్‌కి వచ్చి మాకు సపోర్ట్ చేసిన తనికెళ్ల భరణికి థాంక్ యూసోమచ్. నన్ను చిన్నప్పటి నుంచి సపోర్ట్ చేసిన అమ్మానాన్నలకు థాంక్ యూ. సాయి కార్తీక్ అద్భుతమైన ఆల్బం ఇచ్చారు. దర్శక నిర్మాతలకు థాంక్. ఈ సినిమా కోసం అందరం చాలా కష్టపడ్డాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్



మాట్లాడుతూ, నిర్మాతలు చాలా ఫ్యాషన్‌తో ఈసినిమాచేశారు. విజయ్ సూపర్‌గా పెర్మార్మ్ చేశారు. ఒక అథ్లెట్ ఎదుర్కునే సవాళ్లని చాలా అద్భుతంగా చూపించారు. ఈ సినిమా పెద్దహిట్ కావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ లక్ష్మినారాయణ. సి.. మన స్పోర్ట్స్‌లో వుండే పాజిటివ్స్, నెగిటివ్స్‌ని బేస్ చేసుకొని ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమాని తీశాం. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలు, హీరో విజయ్ రాజాకి థాంక్‌యూ. ఈసినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది అన్నారు. నిర్మాత ఆర్.శ్రీను మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది మాప్రొడక్షన్ నంబర్.2. విజయ్ రాజా ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. షూలేకుండా పరిగేత్తేవారు. ఆయన కష్టం చూస్తే చాలా ఎమోషనల్‌గా కనిపించింది. సినిమా తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుంది' అన్నారు. నిర్మాత ఆర్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ. ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఇంట్రస్టింగ్ పాయింట్‌వుంది. మనం అందరం ఏదోఒక స్పోర్ట్ ఆడే వుంటాం.

# 'జై జవాన్' ట్రైలర్

సంతోష్ కల్వచెర్ల కథానాయకుడిగా పావని రామిశెట్టి కథానాయికగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి, సత్యప్రకాస్, నాగినీడు, విజయ్ రంగరాజు, అప్పాజీ అంబరీష్, బిహెచ్ఇఎల్ ప్రసాద్, బలగం సంజయ్, బాల పరంసార్, సంజన చౌదరి ముఖ్యతారలుగా రూపొందిన ఇండిపెండెంట్ ఫిల్మ్ 'జై జవాన్'. నాగరబాబు పోటు దర్శకత్వంలో కేఎస్ క్రియేషన్స్ పతాకంపై ఈశ్వరి కుమారి సమర్పణలో సందిరెడ్డి శ్రీనివాస్‌రావు, పోసం మధుసూదర్ రెడ్డి, పోటు వెంకటేశ్వర్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. దేశభక్తి నేపథ్యంలో దేశ సరిహద్దుకు రక్షణగా నిలుస్తున్న సైనికుడి గొప్పదనాన్ని తెలియజేసే కథాంశంతో రూపొందిన ఈ చిత్రం కాన్సెప్ట్ నచ్చి ఈ చిత్ర ట్రైలర్‌ను ఇండిపెండెన్స్ డే సందర్భంగా ప్రముఖ దర్శకుడు గోపీచంద్ మలినేని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం కాన్సెప్ట్ తనకు నచ్చిందని, ట్రయిలర్ చూస్తుంటే దేశభక్తి నేపథ్యంలో రూపొందిన గొప్ప చిత్రంలా ఈ సినిమా వుండబోతుందని, ఇలాంటి ఇండిపెండెట్ ఫిల్మ్ విజయం సాధించాలని, ఈ సినిమా ద్వారా ఈ టీమ్ అందరికీ మంచి పేరును తీసుకురావాలని ఆయన విషెస్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో సైనికుడి గొప్పతనం గురించి తెలియజేశాం. సంతోష్ కల్వచెర్ల హీరోగా చక్కని ప్రతిబను కనపరిచాడు. ఆయనకు హీరోగా మంచి భవిష్యత్ వుంది. మా ట్రైలర్‌ను ఆవిష్కరించి, మాకు విషెష్ అందజేసిన గోపీచంద్ మలినేనికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైట్ మాస్టర్స్‌రామ్ లక్ష్మణ్‌లు కూడా పాల్గొన్నారు. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే దేశభక్తి వున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే విధంగా, సైనికుడు ఈ దేశంకోసం తమ జీవితాలను ఎలాత్యాగం చేస్తున్నారో కళ్లకు కట్టినట్లు చూపించారు. ప్రాణం తీసి ఆయుధాలంటే భయంలేదు. చావుకోరే శత్రులుంటే కోపం రాదు అంటూ తనికెళ్ల భరణి చెప్పిన సంభాషణ .. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణాన్ని, జీవితానిచ్చిన మాతృభూమి రుణాన్ని తీర్చుకునేదిఒక జవాను మాత్రమే అని సాయికుమార్ చెప్పిన డైలాగులు వింటుంటే గూస్‌బపంప్స్ వచ్చే విధంగా వున్నాయి.ఇండిపెండెన్స్ డే సందర్భంగా విడుదల చేసిన ఈ ట్రైలర్ అందర్ని ఆకట్టుకుంటుంది.



# 'పరాక్రమం' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పరాక్రమం'. శృతి సమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికేషన్ పొందింది. ఈ నెల 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ రోజు 'పరాక్రమం' సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో సందీప్ కిషన్, నిర్మాత ఎస్‌కేఎన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సరోజ్ మాట్లాడుతూ, 'పరాక్రమం' ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన నా మిత్రుడు ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్, హీరో సందీప్ కిషన్‌కు థాంక్స్ చెబుతున్నా. ప్రతి కామన్ మ్యాన్‌కు కనెక్ట్ అయ్యే సినిమా. ఈ పోస్టర్లలో మీకు సత్తిబాబు, లోవరాజు అనే రెండు క్యారెక్టర్స్ కనిపిస్తున్నాయి. లోవరాజు తండ్రి సత్తిబాబు ప్రతి ఒక్కరిలో సత్తిబాబు ఉంటారు. లోవరాజు తండ్రి సత్తిబాబు. ప్రతి ఒక్కరిలో సత్తిబాబు ఉంటాడు.సత్తిబాబు నుంచి లోవరాజు జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమా. కామన్ మ్యాన్‌లా బతకడంకష్టం. మీ లైఫ్‌లో హీరోలు ఉంటారు విలన్స్‌ఉంటారు. ఎన్నో భావోద్వేగాలు ఉంటాయి. అవన్నీ మిమ్మల్ని మీరు తెరపై చూసుకున్నట్లు పరాక్రమం సినిమా ఉంటుంది. నేను అభిమానించే చిరంజీవి పుట్టినరోజు 'పరాక్రమం' రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తా. ఆయనకు భారతరత్న కూడా చిన్నదే అనేది నా అభిప్రాయం. చిరంజీవి అంటే శిఖరం. ఆయన హీరోగా నాలాంటి ఎంతో మందిని ఇన్స్‌ఫైర్ చేశారు అన్నారు. హీరో సందీప్‌కిషన్ మాట్లాడుతూ, బండిసరోజ్ కుమార్ చాలా జెన్యూస్ ఫిలింమేకర్. ఆయన వ్యక్తిత్వం కూడా అలాగే ఉంటుంది. ఆయన సినిమా ఈవెంట్స్ రొటిన్‌గా వుండవు. నేను చెన్నైలో పోర్కాలం అనే సినిమా చూసి ఎవరీ దర్శకుడు అనుకుని ఆశ్చర్యపోయా. ఆయన బండి సరోజ్‌కుమార్. ఆ తర్వాత ఆయనను ఫేస్‌బుక్‌లో వెతికి మరీ టచ్‌లోకి వెళ్లా. మనం ఇండస్ట్రీలోకి గెలవడానికే రాము. ఇదొక ప్రయాణం. ప్రేక్షకుల అభిమానం పొందడానికి ప్రయత్నిస్తుంటా. బండిసరోజ్‌కుమార్ అలాంటి జర్నీ చేస్తున్నారు.ఆయన సినిమాలు యూట్యూబ్‌లో చూసి నేను డబ్బులు పంపించాం. నాకు తెలిసిన వారితో పంపించాం. నేను లౌక్యానికి లొంగుతాను. బండి సరోజ్ కుమార్ లొంగడు. స్వచ్ఛంగా సినిమాలు చేస్తుంటాడు. పరాక్రమం ఒక జెన్యూన్ ఫిల్మ్. ఈసినిమా మీదరణపొందాలి. ఆయనకు ఆయన సినిమాలకు సపోర్ట్ చేసేందుకు నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను అన్నారు. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ, బండి సరోజ్‌కుమార్ డైరెక్టర్ నటుడిగానాకుఇష్టం. ఆయన టాలెంటెడ్ ఫిలిం మేకర్. బండి సరోజ్‌కుమార్ మాంగల్యం వంటి సినిమాలు చూసి



నేనూ డబ్బులు పంపాను. పరాక్రమం సినిమా మన మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే ఆగస్టు 22న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు నా వంతు సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. పరాక్రమం సినిమా బ్లాక్ బస్టర్ అయినా, సూపర్ హిట్‌అయినా, యావరేజ్ అయినా నేను బండిసరోజ్‌కుమార్‌తో సినిమా ప్రొడ్యూస్ చేయబోతున్నా. ఎందుకంటే నాకు ప్రతిభ గలకొత్తవారితో పనిచయడం ఇష్టం. ఆయన లాంటి ప్రతిభావంతులు ఇండస్ట్రీలో ఎదగాలి. పరాక్రమం వంటి చిత్రాలు ఆదరణ పొందితేనే ఇండస్ట్రీ బాగుంటుంది. థియేటర్స్ సర్వైవ్ అవుతాయి. ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకున్నా అన్నారు.ఈ కార్యక్రమంలలో పరాక్రమం చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.




## కర్బన ఉద్గారాలు లేని సంస్థగా ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు గుర్తింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో కర్బన ఉద్గారాలు లేని మొట్టమొదటి విమానాశ్రయంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం గుర్తింపును సాధించింది. ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్(ఎసిఐ) కార్బన్ అక్రెడిటేషన్ ప్రోగ్రామ్ (ఎసిఎ) కింద కర్బన ఉద్గారాలు లేని ఎయిర్‌పోర్టు హోదాను సాధించిన మొదటి విమానాశ్రయం మాదేనని జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇంటర్నేషనల్ అనుబంధంగా ఉన్న ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు యాజమాన్యం ప్రకటించింది. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నికర కర్బన ఉద్గారాలు లేని ఎయిర్‌పోర్ట్ హోదా ఐదో స్థాయిని సాధించిన మొట్టమొదటి విమానాశ్రయంగా వచ్చిందని ఎయిర్‌పోర్టు మేనేజ్‌మెంట్ నప్రకటించింది. 2030 నాటికి నికర జీరో కర్బన ఉద్గారాల ఎయిర్‌పోర్టుగా మారాలన్న లక్ష్యంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టు లెవెల్-5 సర్టిఫికేషన్ సాధించడం సుస్థిరత, కర్బన ఉద్గారాల నిర్వహణలో సామర్థ్యాన్ని నొక్కి చెపుతోందని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సంస్థ ప్రకటించింది. 2050 నాటికి గ్లోబల్‌స్థాయిలోనే కర్బన ఉద్గారాలు లేని ఎయిర్‌పోర్టుగా రూపుదిద్దుతామని సిఇఒ విధేకుమార్ జైపూరియార్ పేర్కొన్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించుకుంటూ ఎయిర్‌పోర్టు కార్యకలాపాలపైనా కీలకంగా ఫోకస్ పెంచామన్నారు. ఈ క్రమంలోనే 2016 నాటికే 4ప్లస్ స్థాయిని సాధించామన్నారు. ఇపుడు తాజాగా నికర కర్బన ఉద్దారాలు లేని ఐదోస్థాయి గుర్తింపును సాధించామని అన్నారు.



ఔటర్ రింగ్‌రోడ్ వద్ద ప్రమాద దృశ్యం

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

### డ్రైవర్‌తోపాటు ఇద్దరు ప్రయాణికులు మృతి

### మరో ఇద్దరి పరిస్థితి విషమం

**శంషాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డుపై శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద గోల్కండ గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం తుఫాన్ వాహనంలో యాదగిరిగుట్ట దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా పెద్ద గోల్కొండ సమీపలో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మూడు వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో తుఫాన్ వాహనం డ్రైవర్ తాజ్ (40)తోపాటు అందులో ప్రయాణిస్తున్న వరాలు(43) రెండు నెలల పాప మరణించారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరుకు చెందిన కుటుంబంలోని 12 మంది సభ్యులు తిరిగి తమ స్వగ్రామానికి ప్రయాణమయ్యారు. పెద్దగోల్కండ సమీపంలో అదుపు తప్పిన మూడు వాహనాలు ఒకదానికి ఒక్కడి డీకొనడంతో ఘోరం ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన పలువురిని శంషాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలను అవమానించిన కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

### మంత్రి పొన్నం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అందుకే తెలంగాణలోని అక్కా చెల్లెళ్లపై ఫేక్ వీడియోలతో ఆర్టీసీ బస్సుల్లో అల్లం వుల్లి తీస్తున్నారు అని... ఇప్పుడు బ్రేక్ డ్యాన్సులు చేసుకొమ్మని అవమానిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలను అవమానించిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌పై కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్‌లు కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళల పట్ల అవమానపరిచేలా మాట్లాడటం మానుకోవాలని మంత్రి పొన్నం హితవు పలికారు.

## మహిళలను చులకన చేసిన కెటిఆర్‌కు చీపురు దెబ్బలే!

### తమాషానా.. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్ప

### మహిళా సహకార విత్తన అభివృద్ధి కార్పొషన్ చైర్‌పర్సన్ శోభారాణి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మహిళలను రికార్డింగ్ డ్యాన్సర్లుగా చులకనతో కూడిన వ్యాఖ్యలు చేసిన కెటిఆర్ చీపురుదెబ్బలు తప్పదని మహిళా సహకార విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి హెచ్చరించారు. మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని మహిళాలకు బహిరంగంగా బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. బస్సులలో ఉచిత ప్రయాణం చేసే మహిళల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న మాజీమంత్రి కెటిఆర్ తన పద్ధతి మార్చుకోవాలని మహిళా సహకార విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి విడియో ప్రకటనతో హితవు చెప్పారు. మహిళల ఉచిత ప్రయాణం చేయడంపై అక్కసుతోనే ఆ పథకంపై కెటిఆర్ చులకన భావంతో మాట్లాడుతున్నారని ఆమె ఆవేదన చెందారు. మహిళలంటే బ్రేక్‌డ్యాన్సులు రికార్డింగ్ డ్యాన్స్‌లు వేసేవాళ్లలాగా కనిపిస్తున్నారా? మీకేమన్న తమాషాగా ఉందా? అని ఆమె ప్రశ్నించారు. పబ్బులు క్లబ్బులు మీ సంస్కృతి ఆయన డాన్స్ కల్చర్ ప్రజలమీద రుద్దితే ఎలా అని ప్రశ్నించారు. మరోసారి మహిళను కించపరిస్తే మహిళల చేత కెటిఆర్ చీపురు దెబ్బలు తినాల్సి వస్తుంది అని అమె హెచ్చరించారు.

## అసెంబ్లీ, మండలిలో స్వాంతంత్ర్యదిన వేడుకలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** అసెంబ్లీలో, శాసనమండలిలో గురువారం ఉదయం 78వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ శాసనమండలి ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రఘోత్తమ్‌రెడ్డి, దయానంద్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల తోపాటు అసెంబ్లీ కార్య దర్శి నరసింహాచార్యులు, చీఫ్ మార్షల్ కరుణాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు అసెంబ్లీ ఆవరణలో రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

## విద్యుత్ సంస్థల్లో వైభవంగా వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని కొంత భాగానికి విస్తరించి ఉన్న పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్‌తో పాటు, తెలంగాణ విద్యుత్ సంస్థల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లో గురువారం విద్యుత్ సౌధలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, ఇన్ ఛార్జి ట్రాన్స్‌కో సిఎండి సందీప్‌కుమార్ సుల్తానియా జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే విద్యుత్ నియంత్రణా కమిషన్ కార్యాలయంలో ఆ సంస్థ ఛైర్మన్ శ్రీరంగరావు, మింట్ కాంపౌండ్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో సిఎండి వరుణ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి: ఫరూఖీ**

తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ఫరూఖీ సూచించారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన ఎనిమిది నెలల కాలంలో డిమాండ్‌కు తగినట్లుగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో వినియోగదారుల నుండి ఫిర్యాదులు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు. భవిష్యత్‌లో మరింత నాణ్య మైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకు, మెరుగైన సేవల కల్పనకు రింత కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా 11 కెవీ ఫీడర్ సర్వే మొబైల్ యాప్ రూపకల్పనలో అంకిత భావంతో కృషి చేసిన సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఇ రవికుమార్, డివిజనల్ ఇంజనీర్ కె సమ్మయ్య, ఎడి రాపోల్ రాణిలకు లక్ష రూపాయలు, 75 వేల రూపాయలు, 50 వేల రూపాయల చొప్పున ప్రోత్సాహకాలను అందించి సిఎండి ఫరూఖీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు రాములు, నందకుమార్, నర్సింహులు, సుధామాధురి, సివిఒ నారాయణ, ఛీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.న

### స్వాతంత్ర దినోత్సవ వేళ పెరేడ్‌గ్రౌండ్స్..

## గోల్కొండ కోట వద్ద భారీభద్రత

### పోలీసు విభాగాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్‌తోపాటు గోల్కొండ కోట వద్ద భారీభద్రతను ఏర్పాటు చేశారు. పెరేడ్ గ్రౌం డ్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద సిఎం రేవంత్‌రెడ్డి సహా ప్రముఖులు, త్రివిధ దళాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరవడంతో గురువారం ఉదయం నుంచే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీని తరువాత రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా పంద్రాగస్టు వేడుకలు జరిగిన గోల్కొండ కోట వద్ద కూడా ఇంతే స్థాయిలో భద్రతను కల్పించారు.
గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఎగురవేశారు. దీంతోపాటు రాజ్‌భవన్ సహా ఇతర ప్రాంతా లలోనూ భద్రతను పటి ష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర పోలీసు విభాగాల్లో స్వాతంత్ర దిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. డిజిపి కార్యాయం మొద లు కొని లక్డీకాపూల్‌లోని నిఘా విభాగం, బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల సిటీ పోలీసు కమిషనరేట్, నేరెడ్ మెట్‌లో గల రాచకొండ కమిషనరేట్, గచ్చిబౌలిలో గల సైబరాబాద్ కమిషనరేట్లలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా విభాగాల్లో ఉన్నతాధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు

### 'మహాలక్ష్మి'తో 77 కోట్ల మందికిపైగా ఉచిత ప్రయాణం

### స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ విజయవంతంగా అమలు చేస్తున్నారని టీజీఎస్ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 77 కోట్ల మందికి పైగా మహిళలు సురక్షితంగా ఉచిత ప్రయాణం చేశారని పేర్కొన్నారు. గురువారం ఇక్కడి బస్‌భవన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు యాజమాన్యం ప్లాన్ చేస్తోందన్నారు.

ప్రజలకు పర్యావరణహితమైన ప్రయాణ అనుభవం కలిగించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాలకు సంస్థ వాటిని నడిపేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆర్టీసీలో దాదాపు 12 ఏళ్ల తరువాత 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ, ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగు తోందన్నారు. ఈ కొత్త రక్తంతో టీజీఎస్ఆర్టీసీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంను సంస్థ అమలు చేస్తోందన్నారు. బస్సుల్లో యుపిఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్ కార్డ్స్, మొబైల్ టికెట్స్, మొబైల్ బస్ పాస్ సౌకర్యాలను అందుబాటులోకి తీసు కొస్తున్నామని తెలిపారు. డిజిటల్ పేమెంట్స్‌కు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు ప్రస్తుతం దిల్‌సుఖ్‌నగర్, బండ్లగూడ డిపోల్లో విజయ వంతంగా అమల వుతోందనీ, మొదటి దశలో భాగంగా రెండు నెలల్లో సిటీలోని అన్ని బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రయాణికుల భద్రత కోసం బస్సుల్లో డ్రైవర్ మానిటరింగ్ సిస్టం, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టంను సంస్థ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.



బస్ భవన్‌లో పతాకావిష్కరణ తర్వాత మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండి సజ్జనార్

## ఎల్‌ఐసిలో ఘనంగా పతాకావిష్కరణ




హైదరాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో జెడ్ఎం పునీత్‌కుమార్ సింగల్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎల్‌ఐసీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని వేడుకలు జరిగాయి. హైదరాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో గురువారం జెడ్ఎం పునీత్‌కుమార్ సింగల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం దోహదపడే సామర్థ్యం, తోటి పౌరులకు ఆర్థిక, సామాజిక భద్రను అందించడం అనేది ఒక ప్రత్యేక హక్కని, ఇది నిజాయితీగా అమలు చేయడబడాలన్నారు.

ఎల్‌ఐసి ఖాతాదారుల అవసరాలపై అవగాహన కలిగి ఉందని తెలిపారు. వారి బీమా, పెట్టుబడుల అవసరాలను తీర్చడానికి, అదే సమయంలో కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో నిరంతరం నిమగ్నమై ఉన్నామని చెప్పారు. ఖాతాదారులకు అవసరమైన సేవలను అందించడంలో దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా వాటా దారులందరికీ విలువ పెంపుదలని సృష్టించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు రాజేష్ భరద్వాజ్, ఉతుప జోసెఫ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఐదేళ్లలో సాధికారత దిశగా అంకిత భావంతో పనిచేస్తాం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** వచ్చే ఐదు సంవత్సరాల్లో దేశాన్ని అన్ని రంగాల్లో సాధికారత సాధించే దిశగా అంకితభావంతో, చిత్తశుద్ధితో పని చేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 78 స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా న్యూఢిల్లీలోని తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి దేశ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంగా భాగంగా పనిచేస్తామన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు.

## నాడు మన్మోహన్‌సింగ్.. నేడు రేవంత్

### రైతు రుణమాఫీపై పిసిసి మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రైతు రుణమాఫీ గతంలో దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ నాడు ఏక మొత్తం చేయగా నేడు రేవంత్‌రెడ్డి తెలంగాణ సిఎంగా ఒకేసారి ఏక మొత్తం చేశారని పిసిసి మాజీ అధ్యక్షుడు సినియర్ నేత వి.హను మంతరావు అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో గురువారం మాట్లాడుతూ ఎన్ని కలలో ఇచ్చిన ప్రతి హామి అమలు చేస్తామని తెలిపారు. రాహుల్‌గాంధీ ఎస్సీ, బిసి, ఎస్టీల కోసం కులగణ తీసుకొచ్చారని ఆయన అన్నారు. కులగణన తరువాతనే పంచాయతీ ఇతర స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలని విహెచ్ డిమాండ్‌చేశారు. కులగణన వల్ల బిసి, ఎస్సీ, ఎస్టీలకు చెందిన అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని వారి వాటా వారికి లభిస్తుందని ఆయన అన్నారు. మొన్నటి వరకు స్వాతంత్రం వద్దని చెప్పిన వాళ్లు దేశాన్ని ఢిల్లీలో పాలిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో ఏ సంబంధంలేని పాల్గొనని వారు ఈ దేశాన్ని పాలిస్తున్నారని అందుకే ప్రజల హక్కులపై పాశవికదాడి జరుగుతోందని ఆయన ఆవేదన చెందారు.

## పవర్ గ్రిడ్‌లో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవం



**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని కొంత భాగానికి విస్తరించి ఉన్న సదరన్ రీజియన్‌కు సంబంధించి సికింద్రాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. రీజియన్ చీఫ్ జనరల్ మేనజర్ అఖిలేష్ పాఠక్ జాతీయ జెండాను అవగతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం సైన్స్, టెక్నాలజీ, ఎడ్యుకేషన్, హెల్త్ కేర్, ఎకనామిక్ డవలప్‌మెంట్ వంటి వివిధ రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. మన దేశ బలం మన ఐక్యతతో ఉందనే విషయాన్ని గర్తించుకోవాలని చెప్పారు. భారత్ దేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలకు నిలయమన్నారు. ఈ సమతుల్యతే వాస్తవానికి మన గొప్ప బలమని, పరస్పర గౌరవం, అవగాహన, సహకారం ద్వారా సవాళ్లను అధికమించి, అభివృద్ధి పథంలో పయనించగలమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీజీఎం అరుణ్‌కుమార్, నానాజీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో గంజాయి నూనె పట్టివేత

### అరకు నుంచి హైదరాబాదుకు సరఫరా

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** నాంపల్లి ప్రాంతంలో గురువారం భారీ ఎత్తున గంజాయి నూనెని పట్టుకున్నారు ఎక్సైజ్ శాఖ పోలీసులు. నిందితులు గంజాయి నూనెని ఆంధ్ర నుంచి ఇక్కడికి తెచ్చి రహస్యంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరకు ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు 1.5200 కిలోల గంజాయి నూనె తరలించిన సమాచారం రావడంతో గురువారం తెల్లవారుఝామున దాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు నిందితులను అరెస్ట్ చేశారు.

పట్టుబడిన నిందితులు కుకట్‌పల్లికి చెందిన జయచందర్, నిజాంపేటకు చెందిన మంగపేట రాజేశ్‌కుమార్, కుత్‌బుల్లా పూర్‌కు చెందిన కట్టా చింటూలుగా గుర్తించారు. గంజాయిని అమ్ముతూ నిరంతరం పోలీసులకు పట్టుబడేవారు ఎక్కువవుతుండడంతో, హ్యాష్ ఆయిల్ రూపంలో పలువురు అక్రమ వ్యాపారులు గంజాయి విక్రయానికి తెరతీసినట్లు పోలీసులు చెబుతున్నారు. పట్టుబడిన నిందితుల నుంచి రూ.8లక్షల విలువ గల 203 గంజాయి నూనె సీసాల బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో పెట్టెలో 7.5 ఎంఎల్ గంజాయి నూనె ఉన్నట్లు తెలిపారు. వాటితో పాటు రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ స్కీం అమలు

### కేంద్ర విద్యుత్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకాన్ని అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా మూలధన వ్యయంలో 40 శాతం వరకూ ఆర్థిక సహాయాన్ని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ రూపంలో బడ్జెటరీ సపోర్టుగా అందచేయనుంది. తద్వారా 4000 మెగావాట్లు పర్ అవర్‌తో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను 2030-31 నాటాకి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. తద్వారా బ్యాటరీ నిల్వ వ్యవస్థలకు అయ్యే వ్యయాన్ని తగ్గించడంతో పాటు, వాటి లాభదాయకతను పెంచుతుందని వెల్లడించింది. ప్రధానంగా సౌర, పవన విద్యుత్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవడం కోసం రూపొందించిన ఈ పథకం ద్వారా వినియోగదారులకు తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్‌ను అందచేయడమే ధ్యేయ మని వివరించింది. ఇందుకు గాను 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా 9,400 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృ చేయనున్నట్లు పేర్కొంది.న



గురువారం న్యూఢిల్లీలో భారత ఒలింపిక్స్ అథ్లెట్లతో ప్రధాని మోడీ



## భారత్ ఒలింపిక్స్ అథ్లెట్లతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** పారిస్‌ఒలింపిక్స్‌లో భారత్ తరపునప్రాతినిధ్యం వహించినఅథ్లెట్లబృందాన్ని ప్రధాని మోడీ అభినందించారు. గురువారం మధ్యాహ్నం ప్రధాని తననివాసంలో క్రీడాకారులను కలిసి వారితోముచ్చటించారు. షూటర్ మనూబాకర్ ఒలింపిక్ పతకం సాధించినపిస్టల్‌ను ప్రధానికి చూపించింది. రెండోసారి వరుసగా కాంస్యం సాధించిన హాకీ పురుషులజట్టు ప్రధానికి ప్రత్యేక కానుక ఇచ్చింది. ఆటగాళ్లంతా సంతకంచేసిన ఒక జెర్సీ, హాకీ స్టిక్‌ను అందచేసారు. కాంస్యం అందుకున్న రెజ్లర్ అమన్‌షెహ్రావత్ కూడా భారత జెర్సీని ప్రధానికి బహుమతిగా ఇచ్చారు. తర్వాత ప్రధాని క్రీడాకారులమధ్య కలియతిరుగుతూ వారితో సంభాషించారు. ఒలింపిక్స్‌లో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. 140 కోట్లమంది భారతీయుల తరపున మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. మరిన్ని కొత్త కలలు ఆశయాలతో ముందుకెళదాం. వాటికి సాకారంక ఓసం నిరంతరం కృషిచేద్దాం అని క్రీడాకారులనుప్రోత్సహించారు. కేంద్రక్రీడల మంత్రిమన్సుక్ మాండవీయ భారత ఒలింపిక్ అధ్యక్షురాలు పిటి ఉష తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఒలింపిక్ అథ్లెట్లబృందం మొత్తం పాల్గొన్నారు. వీరంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసారు.

# బంగ్లా టెస్ట్ సిరీస్‌కు భారత్

## నలుగురు ఆటగాళ్ల రీ ఎంట్రీ

### 15 నెలల తర్వాత స్టార్ ప్లేయర్ రిటర్న్





ఢిల్లీ: మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న భారత్-బాంగ్లాదేశ్ మధ్య టెస్ట్ సిరీస్‌కుగాను రెండు దేశాల క్రికెట్ బోర్డులు జట్ల ఎంపికల్లో తలమునకలై ఉన్నాయి. సెప్టెంబరు 19వ తేదీ నుండి మొదలయ్యే బాంగ్లాదేశ్‌తో భరత్ జట్టు నేరుగా టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ సమీపిస్తున్న తరుణంలో టీమిండియాను కూడా ప్రకటించాల్సి ఉంది. కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో శ్రీలంక చేతిలో ఓటమి రుచి చూసి తిరిగి వచ్చిన టీమిండియా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటోంది. మళ్లీ సెప్టెంబరు 19 నుండి బంగ్లాదేశ్‌తో జరగబోయే టెస్ట్ సిరీస్‌కు సిద్ధం కావాల్సి ఉంటుంది. ఈ లోపుగా టీమిండియాలో మార్పులు చేర్పులు చేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. బాంగ్లాదేశ్‌తో జరిగే ఈ సిరీస్ కోసం నలుగురు భారత్ ఆటగాళ్లు తిరిగి రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ నలుగురు ఆటగాళ్లలో ఒకరు 15 నెలల తర్వాత టెస్టు మ్యాచ్ ఆడటం గమనార్హం. బాంగ్లాదేశ్‌తో తలపడనున్న టీమిండియా టెస్టు జట్టులోకి తిరిగి రాగల నలుగురు ఆటగాళ్లలో జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీ, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా పేర్లు ఉన్నాయి. వీరిలో బుమ్రా, అశ్విన్, జడేజా ఈ ఏడాది మార్చిలో తమ చివరి టెస్టు మ్యాచ్ ఆడారు. అయితే షమీ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను గత ఏడాది జూన్‌లో ఆడాడు. కాగా గాయం కారణంగా షమీ టీమిండియాకు దూరంగా ఉన్నాడు. టెస్టు క్రికెట్‌లోనే కాకుండా బంగ్లాదేశ్ టూర్ ప్రారంభమయ్యే సమయానికి వైట్ బాల్ క్రికెట్‌లో షమీ ఏదైనా మ్యాచ్ ఆడాలంటే 10 నెలల సమయం ఉండేది. విశేషం ఏమిటంటే షమీ ఇప్పుడు నైట్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. ఇక అశ్విని విషయంలో భారత్ జట్టు మేనేజ్మెంట్ విధానం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. అతను రెడ్ బాల్ క్రికెట్‌లో మాత్రమే ఆడతాడు. మార్చిలో ఇంగ్లండ్‌తో స్వదేశీ సిరీస్‌ను ఆడిన తర్వాత, అతను ఇప్పుడు నేరుగా బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌ను ఆడనున్నాడు. ఈ ఏడాది మార్చిలో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను ఆడిన తర్వాత టీ 20 ప్రపంచ కప్‌లో బుక్రమా, జడేజా కూడా టిమిండియాలో భాగమయ్యారు. శ్రీలంకతో జరిగిన వైట్ బాల్ సిరీస్ నుండి వీరిద్దరికి విశ్రాంతినిచ్చింది. ఇప్పుడు ఈ ఇద్దరు ఆటగాళ్లు బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ నుండి టీమిండియాలో పునరాగమనం చేయనున్నారు. ఇక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవడం కోసం బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ముఖ్యమైంది. ఇటువంటి పరిస్థితిలో షమీ, బుమ్రా, అశ్విన్, జడేజాల పునరాగమనం భారత్‌కు మరింత ముఖ్యమైనదిగా మారింది. షమీ, బుమ్రా కలిసి భారతన పేస్ అటాక్‌కు బలం చేకూర్చారు. స్పిన్‌లో అశ్విన్, జడేజా జోడీ అద్భుతాన్ని ప్రపంచం చాలా సార్లు చూసింది. గత నాలుగేళ్లగా చూస్తే ఆంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలరున ఈ నలుగురే కావడం విశేషం. 2020 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ బుమ్రా అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధికంగా 181 వికెట్లు పడగొట్టగా, అశ్విన్ 180 వికెట్లతో అతని వెనుక ఉన్నాడు. ఇక జడేజా 141 వికెట్లు, షమీ 127 వికెట్లు తీశారు.



## ప్రారంభమైన మహారాజా ట్రోఫీ

**ఢిల్లీ:** కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే మహారాజా ట్రోఫీ మూడో సీజన్ ప్రారంభమైంది. గురువారం నుండి ఈ ట్రోఫీని నిర్వహిస్తోంది. తొలి రోజు బెంగుళూరు బ్లాస్టర్స్-గుల్బర్గా మిస్టిక్స్‌కు, శివమొగ్గ లయన్స్-మైసూరు వారియర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. కాగా మహారాజా ట్రోఫీ మూడో సీజన్ ఈ నెల 15 నుండి ప్రారంభమై సెప్టెంబరు 1వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొంటున్నాయి. గుల్బర్గా మిస్టిక్స్, బెంగుళూరు బ్లాస్టర్స్, మైసూర్ వారియర్స్, హుబ్లీ టైగర్స్, మంగళూరు డ్రాగన్స్, శివమొగ్గ లయన్స్ జట్లు మహారాజా ట్రోఫీ టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ టోర్నమెంట్ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ఒక జట్టు మిగిలిన జట్లతో రెండు సార్లు తలపడాల్సి ఉంటుంది. టాప్ 4లో నిలిచిన నాలుగు జట్లు సెమీఫైనల్, ఫైల్‌కు చేరుకుంటాయి. సెప్టెంబరు 1న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. హుబ్లీ టైగర్స్ డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా బరిలోకి దిగుతుంది. ఈ టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లో జరుగుతాయి.

## మహిళల వరల్డ్ కప్‌ను భారత్‌లో నిర్వహించలేం

### అంతర్జాతీయ క్రికెట్ మండలికి బిసిసిఐ షాక్

**ఢిల్లీ:** మహిళల టీ 20 వరల్డ్ కప్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. తమ దేశంలో ఈ టోర్నీని నిర్వహించలేదమని భారతన క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు స్పష్టం చేసింది. అక్టోబరులో మహిళల టీ20 పపంచ కప్-2024 మెగా టోర్నీని బంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి ఉండగా, అక్కడకొన్ని రోజులుగా ఘర్షణలు, ఆందోళనలతో అట్టుడుకుతూ ఇంకా పరిస్థితులు చక్కబడ లేదు. ఈ నేపథ్యంలో దాని నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వరల్డ్‌కప్ వేదికను తరలించే ప్రయత్నంలోఉంది.ఆ ప్రక్రియలో భాగంగానే ప్రత్యమ్నాయ వేదికగా భారత్‌లో ఈ మెగా టోర్నీని నిర్వహించే విషయమై సంప్రదించింది. అయితే ఇందుకు భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు మాత్రం క్రికెట్ కౌన్సిల్‌కుషాక్ ఇచ్చింది. గత ఏడాది సొంత గడ్డపై వన్డే వరల్డ్ కప్ నిర్వహించిన బిసిసిఐ వచ్చే ఏడాది మహిళల వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఆతిధ్యం ఇవ్వనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మహిళల టీ 20 వరల్డ్ కప్ మెగా టోర్నీని భారత్‌లో నిర్వహించడం సాధ్యం కాదని భారత్ క్రికెట్ బోర్డు తెగేసి చెప్పేసింది. ఇప్పుడు మా దేశంలో వర్షాలు బాగా పడుతున్నాయని, అంతకంటే ముఖ్యమైన విషయం వచ్చే ఏడాది మహిళల వన్డే వరల్డ్ కప్‌ను నిర్వహించబోతున్నట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జై షా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు వివరణ ఇచ్చారు. ఈ పరిస్థితుల్లో మహిళల టీ 20 ప్రపంచ కప్ టోర్నీకి ఆతిధ్యం ఇస్తామని చెప్పలేమని తెలిపారు. ఒక వేళ అంగీకరించినట్లయితే వరుసగా రెండు వరల్డ్ కప్‌లను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం

## బంగ్లా టెస్ట్ సిరీస్‌కు బుమ్రా ఔట్

### ఆ స్థానంలో అర్షదీప్ సింగ్ ఎంట్రీ

**ఢిల్లీ:** శ్రీలంకతో వన్డే సిరీస్ ముగిసన తదుపరి టిమిండియా ప్రస్తుతం సెలవులో ఉంది. అనంతరం స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టిమిండియా తలపడనుంది. సెప్టెంబరు 19వ తేదీ నుండి ఈ రెండు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇక శ్రీలంక పర్యటనకు దూరంగా ఉన్న టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా బంగ్లాదేశ్ జట్టుతో జరిగే సిరీస్‌కు కూడా దూరంగా ఉండనున్నట్లు సమాచారం. ఈ భారత్ పేస్ గుర్రానికి మరి కొన్ని రోజుల పాటు విశ్రాంతి పొడిగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటీ నిర్ణయించనట్లు వెల్లడవుతోంది. బుమ్రా నేరుగా అక్టోబరు నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులోకి రానున్నాడు. ఇక బుమ్రా గైర్హజరీ నేపథ్యంలో యువ పేసర్ అర్షదీప్ సింగ్‌కు అవకాశం ఇవ్వాలని సెలక్టర్లు దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వైట్ బాల్ క్రికెట్‌లో తానెంటో నిరూపించుకున్న అర్షదీప్ ఇప్పుడు టెస్టుల్లో కూడ అరంగేట్రం చేయనున్నాడు. టీ 20 ప్రపంచ కప్-2024లో అద్భుత ప్రదర్శన కనపరిచిన ఈ పంజాబీ క్రికెటర్, శ్రీలంక పర్యటనలోనూ ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే సెలక్టర్లు అతడికి పిలుపునివ్వాలని యోచిస్తున్నారు. మరోవైపు ఈ సిరీస్‌తో దాదాపు 10 నెలల సుదర్ఘీ విరామం తర్వాత స్టార్ పేసర్ మహ్మద్ షమీ రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

## ప్రభుత్వ రంగ బ్యాంకులపై మోడీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ బ్యాంకులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో బ్యాంకింగ్ రంగం సవాళ్లు ఎదుర్కొన్నా, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని సమర్థమైన బ్యాంకుల్లో భారతీయ బ్యాంకులు ఉన్నాయి. మధ్యతరగతి, రైతులు, గృహ కొనుగోలుదారులు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఇ రంగాల అవసరాలను తీర్చడానికి బ్యాంకింగ్ వ్యవస్థ కీలకంగా మారింది' అని పేర్కొన్నారు. న్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న భారతీయ బ్యాంకులు బలంగా మారాయి. గతంలో బ్యాంకింగ్ రంగం పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి ఊహించండి. వృద్ధి లేదు, విస్తరణ లేదు, విశ్వాసం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ఈ వ్యవస్థను పటిష్టం చేసేందుకు సంస్కరణలు తీసుకొచ్చింది. నేడు ఆ సంస్కరణల కారణంగా బ్యాంకుల పనితీరు మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని సమర్థమైన బ్యాంకుల్లో భారతీయ





## స్టాక్స్‌పై ఇన్వెస్టర్లకు నిపుణుల సిఫార్సులు!

**ముంబై, ఆగస్టు 15:** దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ స్టాక్ మార్కెట్ నిపుణులు తమ స్టాక్‌సిఫార్సులను విడుదల చేశారు. గత యేడాది స్వాతంత్ర్యదినోత్సవం తర్వాత అనేక కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టిన విషయం విదితమే. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లు ఈ యేడాది కోసం నిపుణుల సూచీలను పరిశీలిస్తున్నారు. ఆర్తి డ్రగ్స్ విషయానికి వస్తే ప్రస్తుతం ఫార్మాస్యూటికల్ రంగంలో మంచి రాబడులు పొందగల కంపెనీ అని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఈ కంపెనీ షేర్ విలువ గణనీయంగా పెరుగుతుంది. ఈ విధంగా కంపెనీ షేర్ విలువ ప్రస్తుతం ఒక్కోటి రూ.496 స్థాయిలో ట్రేడవుతోంది. భారతదేశంలో రబ్బర్ కెమికల్ మార్కెట్‌లో నోసిల్ ప్రముఖ కంపెనీ. ప్రస్తుతం కంపెనీ షేరు రూ.279 వద్ద ట్రేడవుతుండగా, దీని విలువ రూ.350 వరకు పెరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే కంపెనీ ప్రస్తుతం రుణ రహితంగా ఉంది. ఫెడరల్ బ్యాంకులో షేరు ధర రూ.204 వద్ద ట్రేడవుతోంది. దీని విలువ వీలైనంత త్వరగా రూ.235 చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫెడరల్ బ్యాంకు తన పెట్టుబడిదారులకు బ్యాంకింగ్ రంగ స్టాక్‌లలో





గత యేడాదిలోనే 52 శాతం లాభాన్ని ఇచ్చింది. రానున్న రోజుల్లో ఈస్టాక్ విలువ పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వోల్టాస్ షేరు ధర ప్రస్తుతం రూ.1,550 వద్ద ట్రేడవుతోంది. సమీప భవిష్యత్తులో షేర్ విలువ రూ.1800 స్థాయికి చేరుకోనుందని తెలిసింది. కాబట్టి పెట్టుబడిదారులు ఖచ్చితంగా కంపెనీ స్టాక్‌ను కొనుగోలు చేయవచ్చు. అలాగే జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అమ్మకాలు 45శాతం పెరిగాయి. హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ ఒక్కో షేరు రూ.4,460 వద్ద ట్రేడవుతోంది. దీనివిలువ దాదాపు 15నుంచి 20శాతం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎల్అండ్‌టి ప్రస్తుతం దీని విలువ ఒక్కో షేరుకు రూ.3,543గా ఉంది. త్వరలో స్టాక్ ధర 15శాతం మేర లాభపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. భారత్‌డైనమిక్స్ ప్రస్తుతం ఈ కంపెనీలో ఒకషేరు రూ.1320 వద్ద ట్రేడవుతోంది. దీని విలువ రూ.1500 వరకు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్లాటినం ఇండస్ట్రీస్ వీలైనంత భవిష్యత్తులో రూ.4,400 దాటుతుందని పెట్టుబడి పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే కంపెనీ ప్రస్తుతం సీసం లేని ఉత్పత్తులు, పివిసి పైపులపై దృష్టిసారిస్తోంది. సుయోక్ టెలిమాటిక్స్‌కంపెనీ ప్రస్తుతం ఈకంపెనీ ఒకషేరు విలువ రూ.1,471 వద్ద ట్రేడవుతోంది. ఈ కంపెనీ కమ్యూనికేషన్ కంపెనీలకు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ. వీలైనంత త్వరగా ఈ కంపెనీ షేరు విలువ రూ.1,800కి చేరనుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రభుత్వ రంగానికి చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను సవరించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటును (ఎంసిఎల్ఆర్) 10బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో కన్జూమర్, ఆటో రుణాలు మరింత ప్రియం కానున్నాయి. సవరించిన ధరలు ఆగస్టు 15 నుంచే అమల్లోకి వస్తాయని ఎస్‌బిఐ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఈ యేడాది జూన్‌లో చివరిసారిగా ఎంసిఎల్ఆర్‌ను సవరించింది. సవరించిన రేట్ల ప్రకారం, వివిధ కాల వ్యవధులకు ఎంసిఎల్ఎల్ఆర్ 8.20 శాతం నుంచి గరిష్టంగా 9.1శాతంగా ఉంది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 8.20శాతానికి చేరగా, నెల, మూడు నెలల కాల వ్యవధులకు లెండింగ్ రేటు 8.45శాతం నుంచి 8.5 శాతానికి చేరింది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.85శాతానికి, యేడాది లెండింగ్‌రేటు 8.85 నుంచి 8.95 శాతానికిపెరిగింది. రెండేళ్ల ఎంసిఎల్ఆర్ 9.05శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్ఆర్ 9.1 శాతానికి పెంచుతున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. బ్యాంకులు డిపాజిట్లసమీకరణకు చేసిన వ్యయాల ఆధారంగా ఈ ఎంసిఎల్ఆర్‌ను నిర్ణయిస్తుంటాయి. ఒకరోజు నుంచి మూడేళ్ల వ్యవధికి ఈ వడ్డీరేటును నిర్ణయి స్తుంటాయి. ఎక్కువగా యేడాది ఎంసిఎల్ఆర్‌కు చాలావరకు రుణాలు అనుసంధానమై ఉంటాయి. ముఖ్యంగా ఆటోలోన్స్ యేడాది ఎంసిఎల్ఆర్ కు, పర్సనల్ లోన్స్ రెండేళ్ల ఎంసిఎల్ఆర్‌తో అనుసంధానమై ఉంటాయి. గృహరుణాల జారీకి పరిగణనలోకి తీసుకునే ఎక్స్ టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్‌లో మాత్రం ఎలాంటి మార్పూ చేయ లేదు. ప్రస్తుతం ఈరుణాలపై వడ్డీరేట్లు 8.50శాతం నుంచి 9.65 శాతం మధ్య ఉన్నాయి.





## బ్యాంకు ఖాతా లేకున్నా యుపిఐ పేమెంట్స్..

**ముంబై, ఆగస్టు 15:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తున్న యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ప్లాట్‌ఫామ్‌పై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) మరో కొత్త ఫీచర్ పరిచయం చేసింది. బ్యాంకు ఖాతా లేకున్నా ఒకరి యుపిఐ అకౌంట్‌ను వేరొకరు వాడుకునేలా యుపిఐ సర్కిల్ పేరిట కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. డెలిగేట్ పేమెంట్స్‌గా పేర్కొనే ఈ ఫీచర్‌కు సంబంధించి తాజాగా ఓ నోటిఫికేషన్ జారీచేసింది. ఇంతకీ ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుంది? దీంతో ఏవిధంగా ప్రయోజనం? లావాదేవీలపై ఎలాంటి పరిమితులున్నాయి? ప్రస్తుతం బ్యాంకు అకౌంట్ ఉన్నవారు తమ మొబైల్‌లో యుపిఐ సేవలను వాడుకోవచ్చు. ఎవరి యుపిఐని వారే వినియోగించుకోవడానికి వీలుంది. వేరొకరు వాడేందుకు అనుమతి లేదు. కొత్తగా తీసుకొచ్చిన యుపిఐ సర్కిల్‌తో అది సాధ్యం కానుంది. ప్రైమరీ యుపిఐ అకౌంట్‌ను కుటుంబసభ్యులు, పరిచయం ఉన్న వ్యక్తులతో పంచుకునే వెసులుబాటును కల్పిస్తోంది. అంటే ఒకరి బ్యాంకు అకౌంట్‌ను వేరొకరు వినియోగించి లావాదేవీలు జరపొచ్చన్నమాట. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా బయటకు వెళ్లినప్పుడు వారి లావాదేవీల కోసం ఈ ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు. లేదంటే స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు వారి ఖర్చుల కోసం మీ యుపిఐ ఖాతాను పంచుకోవచ్చు. లేదంటే ఇంటి ఖర్చులను ట్రాక్ చేసేందుకు అందరూ ఒకటే బ్యాంక్ ఖాతాను వినియోగించడానికీ ఈ యుపిఐ ఫీచర్ ఉపయోగపడుతుంది. బ్యాంకు ఖాతా లేనందున ఇప్పటికీ నగదు లావాదేవీలపై ఆధారపడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఈ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు ఎన్‌పిసిఐ పేర్కొంది. యుపిఐ యాప్స్, పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఈ సేవలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నాయి. యుపిఐ డెలిగేట్ పేమెంట్ కోసం ప్రైమరీ యుపిఐ హోల్డర్ ఒక మ్యాండేట్‌ను క్రియేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు తన కాంటాక్టులోని నచ్చిన నంబర్‌ను ఎంచుకోవచ్చు. ఒక ప్రైమరీ యూజర్ గరిష్టంగా ఐదుగురు సెకండరీ యూజర్లను ఎంచుకోవచ్చు. సెకండరీ యూజర్ మాత్రం ఒక ప్రైమరీ యూజర్ అకౌంట్‌ను మాత్రమే వినియోగించడానికి వీలుంటుంది. ప్రైమరీ యూజర్ సెకండరీ యూజర్ల చెల్లింపులకు సంబంధించి నగదు, వినియోగంపై పరిమితి విధించొచ్చు. నెలకు గరిష్టంగా రూ.15 వేలు వరకు వినియోగించుకోవచ్చు. గరిష్టంగా రూ.5వేలు వరకు లావాదేవీలు చేయొచ్చు. సెకండరీ యూజర్ చేసే లావాదేవీలు ప్రైమరీ అకౌంట్ హోల్డర్ యుపిఐ యాప్, బ్యాంకు ఖాతాలో కనిపిస్తాయి. చెల్లింపులకు సంబంధించి పూర్తి డెలిగేషన్ ఇస్తే, సెకండరీ యూజర్ ఎలాంటి అవాంతరాలూ లేకుండా చెల్లింపులు చేయొచ్చు. అదే పాక్షిక డెలిగేషన్ ఇస్తే, సెకండరీ యూజర్ నుంచి వచ్చే రిక్వెస్ట్‌ను ప్రతిసారీ ప్రైమరీ యూజర్ ఆమోదించాల్సి ఉంటుంది.





# వాణిజ్యం

## యుఎస్‌లో తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం

**వాషింగ్టన్, ఆగస్టు 15:** అమెరికా ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం చివరకు తగ్గుముఖం పడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. లేబర్ డిపార్ట్‌మెంట్ బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం, జులై నెలలో అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం 2.9శాతానికి పడిపోయింది. అంతకుముందు జూన్ నెలలో ఇది 3శాతంగా నమోదైంది. ఒక నెల వ్యవధిలోనే ఇది 0.1శాతం తగ్గింది. కరోనా మహమ్మారి ప్రారంభమైన తర్వాత బలమైన ధరల పెరుగుదల కారణంగా వినియోగదారుల ధరల సూచిక భారీగా పెరిగింది. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. అయితే క్రమంగా



ధరలు తగ్గుముఖం పడుతుండడతో వినియోగదారుల కొనుగోలు శక్తి పుంజుకుంటుంది. చాలా కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నాయి. అంతకుముందు ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచింది. దీంతో వస్తువులు, సేవల కోసం డిమాండ్‌ను మందగించడానికి ప్రయత్నించింది. ప్రస్తుతం అంచనాలకు అనుగుణంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండడంతో ఫెడరల్ సెప్టెంబర్ 17-18 పాలసీ సమావేశంలో వడ్డీరేటు తగ్గింపుపై ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిసింది. అలాగే జులైలో నిరుద్యోగం రేటు మూడేళ్ల గరిష్ట స్థాయి 4.3శాతానికి పెరిగింది. నిరుద్యోగిత రేటులో వరుసగా నాలుగో నెలవారీ పెరుగుదల కనిపించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.